

2వ పేజీలో...

## శాంతించిన గోదారమ్మ

ప్రమాద హెచ్చరికలన్నీ ఉపసంహరణ

ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం

వినాయకచవితిలోపు మరలా పెరుగుతుందని అంచనా

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 23, ఆగష్టు 2025 16 పేజీలు

# ఎవడ్రా.. మనల్ని ఆపేది!



**అశ్వాపురం, ప్రభాతవార్త :** గుట్టలేట్లా కరుతున్నాయంటే అశ్వాపురం, మణుగూరు, బయ్యారం, పినపాక, భద్రాచలం, ఏటపాక, ఆంధ్రా తెలంగాణా, ఇది పాటకాదు, ఇక్కడ అక్కడ అని సందేహం వద్దు ఎక్కడికి కావాలన్నా, ఎంత కావాలన్నా రెడీ గా ఉంటుంది.రాత్రి పగలు తేడా లేదు,ధనార్జనే ధ్యేయంగా అక్రమ రవాణా సాగుతుంది. నిబంధనలకు విరుద్ధంగా ఈ రవాణా సాగుతుంది. అశ్వాపురం మండలంలోని సీతారామా ప్రాజెక్టు మట్టి, మెటల్ మాఫియా సిరులు కురిపిస్తున్నాయి. సినిమాలో సన్నివేశాలను తలదన్నే రీతిలో ఈ మాఫియా ఉంటుంది. రోజుకు వున్న 24 గంటల్లో ఒక్క సెకను కూడా ఖాళీగా ఉండరు. చుట్టు ప్రక్కల 100 కిలో మీటర్ల లోపు ఎక్కడ వెంచర్ వేసినా ,ఎక్కడ భారీ కట్టడాలు కట్టినా ఇక్కడినుంచే రవాణా. ఈ మాఫియా దున్నేవాడిదే భూమి అన్నట్లు తోలే వాడిదే మట్టి అయినా, మెటల్ అయినా,ఇసుక అయినా.ఇలా ఉంది అడ్డు లేదు అదుపు లేదు వారి ఇష్టం మేము ఎవరినైనా భయపెడతం అని బెదిరింపులు.

### గుట్టల మాటున గుట్టుగా దందా

### మూడు జెసిబిలు, ఆరు టిప్పర్లు

2 లో..

సిరులు కురిపిస్తున్న గ్రావెల్

అక్రమ క్రషర్ మిల్లులు

అంతా మనమే, ఇసుకా మనదే, మట్టి మనదే, మెటల్ మనదే

అందరికీ అన్నీ ఇచ్చాం

తిలా పాపం తలా పిడికెడు

## రూ.2 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

### ఇద్దరి అరెస్ట్


**ఇల్లందు(టేకులపల్లి), ఆగష్టు22, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెద్ద ఎత్తున గంజాయిని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను డి.ఎస్.పి చంద్రభాను శుక్రవారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. టేకులపల్లి ఎస్సై ఎ.రాజేందర్, పోలీస్, సిసిఎస్ సిబ్బందితో కలిసి గురువారం



2వ పేజీలో...

## రెడ్ టైగర్‌కు మరోసారి పట్టం

- రెండోసారి సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎమ్మెల్యే కూనంనేని ఎన్నిక
- హర్షం వ్యక్తం చేసిన సీపీఐ శ్రేణులు



**కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:** కొత్తగూడెంకు చెందిన కూనంనేని సాంబశివరావు సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మేడ్చెల్ జిల్లా గాజులరామవరంలో మూడు రోజులపాటు జరిగిన మహాసభలో కూనంనేని ఎన్నికయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కూనంనేని ఐదు దశాబ్దాలుగా సీపీఐలో కీలకపాత్ర పోషిస్తున్నారు. 2005 నుంచి 2009 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2009లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి అప్పటి మంత్రి వనమా వెంకటేశ్వరరావుపై ఎమ్మెల్యేగా గెలిశారు. తిరిగి 2023లో

2 లో..

## రూ.2 కోట్ల విలువైన గంజాయి పట్టివేత..

(మొదటి పేజీ తరువాయి..)

సాయంత్రం వెంకట్యాతండ గ్రామ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆర్ జె 06 జిసి 0833 నెంబర్ గల టాటా 10 టైర్ల లారీపై అనుమానం వచ్చి ఆపి తనిఖీ చేయగా 424.950 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఒడిశా నుంచి రాజస్థాన్ కు గుట్టుచప్పుడు కాకుండా 424.950 కేజీల గంజాయి భద్రాచలం వైపు నుంచి టేకులపల్లి మీదుగా తరలిస్తున్న క్రమంలో పోలీసులు వాహనాన్ని తనిఖీ చేశారు. లారీ క్యాబిన్లో సీట్ల కింద గంజాయి ప్యాకెట్లను నింపి ఉన్నట్లు గుర్తించారన్నారు. గంజాయి తరలిస్తున్న ప్రభులాల్ గుర్జర్, శివరాజ్ గుర్జర్ లను విచారించగా ఒడిస్సా నుంచి రాజస్థాన్ కు తరలిస్తున్నట్లు తెలిపారన్నారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారుగా రూ. 2.12 కోట్లు ఉంటుందని తెలిపారు. గంజాయి తరలించేందుకు లారీ కిరాయి రూ. 2 లక్షల, డ్రైవర్ కు రూ. 20 వేలు ఆశ చూపించి అడ్డదారిలో తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రధాన సూత్రధారులు రాంబాబు, నారాయణ గుర్జర్ లు పరారీ లో ఉన్నారన్నారు. పట్టుకున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈజీ మనీ కోసం అలవాటు పడిన యువత ఎంత పనికైనా దిగజారుతున్నారన్నారు. కుటుంబాలను విషాదంలో నింపడం తప్పవేరే పనిలేదని తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన బిఎన్ఎస్ కొత్త చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయన్నారు. అక్రమంగా గంజాయి రవాణా చేస్తే నిందితులతో పాటు కుటుంబం కూడా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. మీ చుట్టుపక్కల గంజాయి సేవించినట్లు తెలిస్తే తప్పకుండా పోలీసులకు సమాచారం ఇచ్చి గంజాయి నిర్మూలనకు మీ వంతు సాయం చేయాలని కోరారు. వెంకట్యా తండలో వాహన తనిఖీల్లో గంజాయి పట్టుకున్న పోలీసులు, సిసిఎస్ సిబ్బందిని డిఎస్పీ చంద్రబాను అభినందించారు. ఈ సమావేశంలో టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్ టైగర్‌కు మరోసారి పట్టం

(మొదటి పేజీ తరువాయి..)

కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎన్నికై ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. రాష్ట్ర కార్యదర్శిగా గడిచిన మూడేళ్లలో రంగారెడ్డి, వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, మేడ్చల్, మహబూబాబాద్ జిల్లాల్లో అనేక భూపోరాటాలు నిర్వహించి ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు, సాగుభూమిని పంపిణీ చేశారు. వామపక్షం నుంచి ఒకేఒక్క శాసనసభ్యుడిగా ఉన్న కూనంనేని అసెంబ్లీ సమావేశాల్లో ఆయన చేసిన ప్రసంగాలు, సమస్యల ప్రస్తావన కూనంనేనికి వివిధ వర్గాల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. 2023లో జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సిపిఐ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘంగా గెలుపొందడంలో, కొత్తగూడెం నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు గెలిపించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. కూనంనేని రెండో సారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికకావడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం చేశారు.

# శాంతించిన గోదారమ్మ



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా తగ్గుతూ వచ్చింది. గురువారం సాయంత్రం 4 గంటలకు 51.90 అడుగుల ఎత్తులో అత్యధి కంగా నమోదు అయిన గోదావరి నీటిమట్టం మరలా సాయంత్రం 4 గంటలకు నిలకడగా ప్రవహించి తగ్గుముఖం పట్టింది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 5 గంటలకు 49.50 అడుగులకు చేరుకోగా 6 గంటలకు 49 అడుగులకు చేరుకుంది. 7 గంటలకు 48.80 అడుగులకు చేరుకోగా 8 గంటలకు 48.30 అడుగులు, 9 గంటలకు 47.90 అడుగులకు చేరి దిగువకు ప్రవహించగా భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ రెండవ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. అదేవిధంగా 10 గంటలకు 47.50 అడుగులు, 11 గంటలకు 47 అడుగులు, 12 గంటలకు 46.60 అడుగులు, మధ్యాహ్నం 1 గంటలకు 46.20 అడుగులు, 2 గంటలకు 45.80 అడుగులు, 3 గంటలకు 45.30 అడుగులు, 4 గంటలకు 44.80 అడుగులు, సాయంత్రం 5 గంటలకు 44.40 అడుగులు, 6 గంటలకు 43.90 అడుగులు, రాత్రి 8 గంటలకు 43.20 అడుగు లు చేరుకోగా 9 గంటలకు 42.80 అడుగులకు చేరుకుంది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరికను సైతం సబ్‌కలెక్టర్ ఉపసంహరించారు. కాగా నేడు సాయంత్రానికి గోదావరి ప్రవాహం 35 అడుగుల నుంచి 30 అడుగుల వరకు తగ్గనుంది. మరలా వినాయకచవితి లోపు పెరిగే అవకాశాలు ఉండవచ్చునని సంబంధిత అధికారులు అంచనాకు వస్తున్నారు. గోదావరి శాంతించడంతో అధికార యంత్రాంగం, నదీ పరివాహక ప్రాంత ప్రజలు, ముంపు ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గోదావరి పెరిగిన సమయంలో జాతీయ రహదారులపై వరద నీరు అలుగు పోసుకోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కాగా శుక్రవారం గోదావరి తగ్గుముఖం పట్టడంతో జాతీయ రహదారులపైకి చేరిన నీరు వెనక్కి వెళ్ళడంతో రాకపోకలు కొనసాగుతున్నాయి. అదేవిధంగా కూనవరం వద్ద శబరి నది పోటెత్తడంతో గోదావరి నది దిగువ ప్రాంతానికి నెమ్మదిగా పయనమవుతుంది. శబరినదీ సైతం శాంతించిన అనంతరం గోదావరి నీటిమట్టం అనూహ్యంగా తగ్గే సూచనలు ఉండనున్నాయి.

## శ్రావణ మాసం చివరి శుక్రవారం స్వామి అమ్మవారులకు ఉంజల్ సేవ...

యాదగిరిగుట్ట ఆగస్టు 22 ప్రభాతవార్త



యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో శుక్రవారం ఆండాళ్ అమ్మవారికి ఆలయ అర్చకులు నేత్రపర్వంగా నిర్వహించారు.ప్రధానాలయ వెలుపలి ప్రాకారంలో గల అద్దాలమండపంలో లక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య ఊంజల్ సేవను ఘనంగా కనుల పండువగా జరిపారు. ప్రత్యేకంగా పూలతో అమ్మవారిని అందంగా అలంకరించి మన్యుసూక్త పారాయణాల మధ్య ఊంజల్ సేవ అనంతరం అద్దాలమండపంలోని బంగారు ఊయల్లో అమ్మవారినిఅధిష్టింపజేసి వివిధ రకాల పాటలతో శయనింపజేశారు.లక్ష్మీ సమేత నారసింహుడిని ఆలయ మాడవీధుల్లో ప్రధానాలయంలోఊరేగిన స్వామి అమ్మవారలను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని తరించుకున్నారు ఆలయంలో నిత్యపూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి పవళింపుసేవతో ముగిశాయి.భక్తులు జరిపించిన పలు రకాల పూజలు,నిత్య కైంకర్యాల ద్వారా శుక్రవారం ఆలయానికి వివిధ విభాగాల ద్వారా రూ. 28,78, 887,00 నిత్య ఆదాయం వొచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు...

# రెండు ఎరువుల దుకాణాల లైసెన్సులు నిలుపుదల

### టాస్క్ ఫోర్స్ అధికారులు దాడుల్లో తేలిన అధిక ధరలు

సత్తుపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త




రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎరువులు షాపుల దుకాణదారులు అధిక ధరలకు విక్రయించిన, కల్తీ విత్తనాలు, అమ్మినటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిన మేరకు ఖమ్మంటాస్క్ ఫోర్స్ పోలీసులు మారు వేషాల్లో సత్తుపల్లి ఎరువుల దుకాణాలపై గత రెండు రోజుల క్రితం దాడులు చేయడం జరిగింది. యూరియా 45 కేజీల బస్తా ఎమ్మార్పీ రేటు రూ267 రూపాయలు కాగా, బస్తా 330 రూపాయలకు అమ్ముతున్నట్లుగా పోలీసులు గుర్తించారు. యూరియా తోపాటు పొటాషియం మెగ్నీషియం గుళికలు లాంటి ఇతర వస్తువులు కూడా కొనుగోలు చేయాలని దుకాణదారులు రైతులకి షరతులు విధించి రైతుకు ఆర్థిక భారం మోపుతున్నారని పోలీసులు గుర్తించారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు సత్తుపల్లిలోని పార్థసారథి ట్రేడర్స్ దుకాణం, మండలంలోని గంగారం గ్రామంలోని వెంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ దుకాణం లలో బస్తా ఎమ్మార్పీ రేటుకంటే రైతులకు అదనంగా అమ్ముతున్నారని టాస్క్ ఫోర్స్ పోలీసులు గుర్తించి వ్యవసాయ శాఖ అధికారులకు పై రెండు షాపులపై ఫిర్యాదు చేయడం జరిగింది. రెండు షాపుల లైసెన్సులు నిలుపుదల... ఏ డి ఏ... ఖమ్మం టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా మారువేషంలో ఎరువుల షాపులపైదాడులు చేసి అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్నారని వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో, గత రెండు రోజుల క్రితం పై రెండు ఎరువుల దుకాణాలకు షోకాస్ నోటీసులు ఇవ్వటం జరిగిందని అట్టి నోటీసులకు దుకాణదారులు ఇచ్చిన సంజాయిసినంతృప్తిగా లేకపోయేటప్పటికి పై రెండు ఎరువుల దుకాణాలకు లైసెన్సులను తాత్కాలికంగా నిలుపుదలచేసినట్లు సత్తుపల్లి ఏడీఏ శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ప్రభాతవార్తకు తెలిపారు. పార్థసారథి ట్రేడర్స్ దుకాణం, వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ దుకాణంలలో 15 రోజులు వరకు ఎరువులు అమ్మకుండా లైసెన్సు ను నిలుపుదల చేస్తూ నోటీసు జారీ చేసినట్లు ఏడీఏ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వ్యవసాయ శాఖ నిబంధనల న అతిక్రమించినట్లయితే ఎరువుల షాపుల దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### అడిషనల్ ఎస్పీ జీ. రమేష్

నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 22 :

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు యువత అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ అడిషనల్ ఎస్పి జి.రమేష్ సూ చించారు. శుక్ర వారం పట్ట ణంలోనిఎస్ క శాలలో ఎన్ ఎస్ఎస్ యూ నిట్స్, ఎన్ సిసి, పీస్ ఫోరమ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ని ర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సైబర్ నేరాలలో మొబైల్ సైబర్ నేరాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. మొబైల్ సైబర్ నేరాలలో మాల్ వేర్, అవాంఛిత ,యాడ్ నేరాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. సైబర్ క్రైమ్ డీఎస్పీ టి. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నాయని అన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి మాట్లాడుతూ పెరిగిన టెక్నాలజీతో మోసం చేస్తూ ఆన్ లైన్ సైబర్ నేరాలతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని అన్నారు. సైబర్ నేరాలలో తెలంగాణ 10వ స్థానంలో ఉందని అన్నారు. కార్యక్రమంలో పీస్ ఫోరం ట్రస్ట్ ఫౌండర్ హెచ్ దయానంద, తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్లంఢి శ్రీధర్, పీస్ ఫోరం సభ్యులు అశోక్ వర్ధన్, యన్ సి సి కేర్ టేకర్ సి ఎచ్. సుధాకర్, ఎన్ఎస్ఎస్ పీఓలు నర్సింగ్ కోటయ్య, ఎం. వెంకటరెడ్డి, డాక్టర్ ఏ. మల్లేశం డాక్టర్, బొజ్జ అనిల్ కుమార్, కే. శివరాణి, ఎం. సావిత్రి, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, ఎన్సిసి కాడేట్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ట్రక్కులు దొంగ అరెస్ట్

## ..మూడు ట్రక్కులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

.చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 22

నిత్యం ట్రాక్టర్ ట్రక్కులు దొంగతనం చేస్తున్న చింతల నరేంద్ర (23)అనే యువకుడును పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు శుక్రవారం తరలించారు పోలీసులు తెలిపిన వివరాల మేరకు కృష్ణాజిల్లా వత్సవాయి మండలం దబ్బాకులపల్లి గ్రామానికి చెందిన చింతల నరేంద్ర తన స్నేహితుడు ఉదయ్ కిరణ్ అనే యువకులు గత ఆరు నెలల క్రితం మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో కాంపాటి గాంధీకి చెందిన ట్రాక్టర్ ట్రక్కును తన ఇంటి ముందు ఖాళీ స్థలంలో పెట్టి ఉండగా అర్ధరాత్రి సమయంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకొని పోయారని ...అదేవిధంగా 15వ తారీఖున రాత్రి సమయంలో ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన పోసంగులపాటి విష్ణువర్ధన్ అను అతని ఇంటి ముందు ఖాళీ స్థలంలో బోనకల్లు మండలం గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన ధర్మపురి పుల్లారావు అను అతని ట్రాక్టర్ ట్రక్కుని తన స్నేహితుడైన విష్ణువర్ధనికి వ్యవసాయ పనుల నిమిత్తం తన ఇంటి ముందు ఉంచగా అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు దొంగిలించుకునిపోయారని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి దొంగతనాలపై చింతకాని పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఇట్టి విషయాలపై దర్యాప్తు చేస్తుండగా ఈనెల 21వ తేదీన సాయంత్రం ఐదు గంటల సమయంలో ఎస్సై నాగుల మీర తన సిబ్బందితో నామవరం క్రాస్ రోడ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా అదే సమయంలో బోనకల్ వైపు నుండి ఖమ్మం వైపునకు ఒక ట్రాక్టర్ ట్రక్కుతో సహా వస్తుండగా పోలీసు వారిని చూసి వెనక్కు తిప్పుకునే క్రమంలో పోలీసు వారు గమనించి వెంబడించి పట్టుకొని విచారించగా చింతల నరేంద్ర అనే యువకుడు అదుపులో తీసుకునే విచారించారు



దీంతో చింతల నరేందర్ అనే యువకుడు నేనే ట్రక్కులు దొంగతనం చేసిందని ఒప్పుకోవడం జరిగిందన్నారు నేనొక్కడినే కాకుండా నాతోపాటు తన గ్రామానికి చెందిన తన స్నేహితుడైన ముప్పల ఉదయ్ కిరణ్ అనే వ్యక్తి ఇద్దరం కలిసి పొద్దుటూరు గ్రామంలో రెండు కొనిజర్ల మండలం పెద్ద మునగల గ్రామంలో ఒక ట్రక్కును దొంగిలించడం జరిగిందని పెద్దమునగాల లో దొంగిలించిన ట్రక్కుని ఉదయ్ కిరణ్ ఇంటి వద్ద ఉంచినామని ,మిగతా రెండు టక్కులు మా ఇంటి వద్ద ఉన్నాయని వారు తెలిపారు సుమారు మూడు ట్రక్కుల విలువ 4 లక్షల అరవై వేల రూపాయల వరకు ఉంటుందని వారు తెలిపారు అరెస్ట్ అయిన చింతల నరేంద్రను రిమాండ్ కి శుక్రవారం తరలించాగా మరొక దొంగ ఉదయ్ కిరణ్ పరారీలో ఉన్నట్లు వెల్లడించారు

# నేరాలు-దారుణాలు

## అసమాన కలం యోధుడు షోయబుల్లా ఖాన్.



. తిరుమలాయపాలెం, ఆగస్టు 22(ప్రభాత వార్త)

హైదరాబాద్ రాష్ట్రంలో నిజాం,రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ యొక్క ఆగడాలు,నిరంకుశత్వానికీ వ్యతిరేకంగా పోరాడి అమరుడైనా తొలి పాత్రికేయుడు షోయబుల్లాఖాన్ అని బీరోలు సొసైటి ఛైర్మన్,జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామంలో సుబ్లేడు మండల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం షోయబుల్లాఖాన్ 77వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నిరంకుశ నిజాం పాలన,ఆగడాల గురించి తన ఇమ్రోజ్ పత్రికలో నిజాంకి వ్యతిరేకంగా రాసిన దీరశాలి షోయబుల్లా ఖాన్ అని తెలిపారు.నిజాం,రజాకార్లకి వ్యతిరేకంగా ప్రజాపోరాటాలను బలపర్చినందుకు 1948, ఆగష్టు 22 న పత్రికా కార్యాలయం నుంచి ఇంటికి వెళుతున్న సమయంలో రజాకార్లు కాల్పులు జరపడంతో క్రింద పడగా,ఏ చేతులతోనైతే నిజాంను వ్యతిరేకించావో ఆ చెయ్యి నరికి వేసి చంపివేశారని వెల్లడించారు.పెన్నును గన్నుగా మార్చి,అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించిన అసమాన కలం యోధుడు షోయబుల్లా ఖాన్ మన సుబ్లేడు (శుభవీడు) గ్రామానికి చెందటం గర్వకారణం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య వీరన్న,వశపొంగు వీరన్న, మండడి ఇజ్రాయెల్, విజయ్ కుమార్, సుమన్ రెడ్డి,సుందర్,పోలేపంగు బాలరాజు, కంచె వీరన్న,ఎలమంద,సత్యం,మెట్టు ఆంజనేయులు,తాళ్ళ మల్లయ్య,,సత్యనారాయణ,మధు,సతీష్,శ్రీను మోటమర్రి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ.2 కోట్ల విలువైన గంజాయి పట్టివేత..

ఇల్లందు(టేకులపల్లి), ఆగస్టు22, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెద్ద ఎత్తున గంజాయిని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను డి.ఎస్.పి చంద్రభాను శుక్రవారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. టేకులపల్లి ఎస్సై ఎ.రాజేందర్, పోలీస్, సిసిఎస్ సిబ్బందితో కలిసి గురువారం సాయంత్రం వెంకట్యాతండ గ్రామ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆర్ జె 06 జిసి 0833 నెంబర్ గల టాటా 10 టైర్ల లారీపై అనుమానం వచ్చి ఆపి తనిఖీ చేయగా 424.950 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించిన్నట్లు తెలిపారు. ఒడిశా నుంచి రాజస్థాన్ కు గుట్టుచప్పుడు కాకుండా 424.950 కేజీల గంజాయి భద్రాచలం వైపు నుంచి టేకులపల్లి మీదుగా తరలిస్తున్న క్రమంలో పోలీసులు వాహనాన్ని తనిఖీ చేశారు. లారీ క్యాబిన్లో సీట్ల కింద గంజాయి ప్యాకెట్లను నింపి ఉన్నట్లు గుర్తించారన్నారు. గంజాయి తరలిస్తున్న ప్రభులాల్ గుర్జర్, శివరాజ్ గుర్జర్ లను విచారించగా ఒడిస్సా నుంచి రాజస్థాన్ కు తరలిస్తున్నట్లు తెలిపారన్నారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారుగా రూ. 2.12 కోట్లు ఉంటుందని తెలిపారు. గంజాయి తరలించేందుకు లారీ కిరాయి రూ. 2 లక్షల, డ్రైవర్ కు రూ. 20 వేలు ఆశ చూపించి అడ్డదారిలో తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రధాన సూత్రధారులు రాంబాబు, నారాయణ గుర్జర్ లు పరారీ లో ఉన్నారన్నారు. పట్టుకున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈజీ మనీ కోసం అలవాటు పడిన యువత ఎంత పనికైనా దిగజారుతున్నారన్నారు. కుటుంబాలను విషాదంలో నింపడం తప్పవేరే పనిలేదని తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన బిఎన్ఎస్ కొత్త



చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయన్నారు. అక్రమంగా గంజాయి రవాణా చేస్తే నిందితులతో పాటు కుటుంబం కూడా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. మీ చుట్టుపక్కల గంజాయి సేవించినట్లు తెలిస్తే తప్పకుండా పోలీసులకు సమాచారం ఇచ్చి గంజాయి నిర్మూలనకు మీ వంతు సాయం చేయాలని కోరారు. వెంకట్యా తండలో వాహన తనిఖీల్లో గంజాయి పట్టుకున్న పోలీసులు, సిసిఎస్ సిబ్బందిని డిఎస్పీ చంద్రభాను అభినందించారు. ఈ సమావేశంలో టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కామేపల్లి ఎంపీ సెంటర్ లో ముస్తాబవుతున్న వినాయక మండపం



కామేపల్లి,ఆగష్టు 22 ప్రభాత వార్త:

మండల కేంద్రమైన కామేపల్లి లోని ఎంపీ సెంటర్ లో వినాయక చవితి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో,సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేందుకు గాను నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు తగి న ఏర్పాట్లు చేస్తున్నారు.38 వ, గణేష్ వార్షికోత్స వ వేడుకలనుపురస్కరించుకొని ఉత్సవాల నిర్వహించేందుకుగాను వినాయక మండపాన్ని అన్ని రంగుల్లో ముస్తాబు చేస్తున్నా రు.గత ఏడాది కంటే ఈ ఏడా ది ఘనంగా నిర్వహించేందుకు మండపం ఏర్పాటు పనులను ప్రారంభించడం జరిగిందని నిర్వాహక కమిటీ కన్వీనర్ మహంకాళి రామ నరసయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.భక్తులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని శుక్రవారం వారు కోరారు.

## చోరీలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్టు

కొండమల్లేపల్లి,22ఆగష్టు,ప్రభాతవార్త:

రాత్రి సమయాలలో తాళం వేసిన ఇళ్లలో చోరీకి పాల్పడుతున్న



నిందితుడిని కొండమల్లేపల్లి పోలీసులు అరెస్టు చేశారు.దీనికి సంబంధించి శుక్రవారం విలేకరుల సమావేశంలో సిఐ వివరాలు వెల్లడించారు.ఈ నెల 18న కొండమల్లేపల్లి మండలం కుర్రోనితండాలోని కొర్రవట్టి దంజా అనే వ్యక్తి ఇంటితాళం పగులగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు విచారణ చేపట్టినట్లు,ఈ క్రమంలో నిందితుడైన కొండమల్లేపల్లి మండలం,కొర్రోనితండాకు చెందిన కేతావత్ బద్యను పట్టుకుని విచారించగా, నేరం అంగీకరించినట్లు తెలిపారు.నిందితుడినుండి ఒక కెజి వెండి ఆభరణాలు,ఒక లక్ష,50వేలనగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.చాకచక్యంగా వ్యవహరించి కేసును చేధించిన సిఐ,ఎస్ఐలతోపాటుసిబ్బందిని ఎస్పి శరత్చంద్రపవార్ అభినందించారు.

## పందిళ్ళపల్లి లో చోరీ..



చింతకాని, ప్రభాత వార్త ఆగస్టు 22 :

మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో చోరీ జరిగిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వత్సవాయి వెంకటేశ్వర్లు తన కుటుంబ సభ్యులతో కలిసి గత మూడు రోజుల క్రితం ఖమ్మంలో ఉన్న తన కూతురు దగ్గరకు వెళ్లాడు. ఇంటి తలుపులు తెరిచి ఉండడాన్ని గమనించిన చుట్టుపక్కల స్థానికులు వెంకటేశ్వర్లకు సమాచారం అందజేశారు. ఇంటికి వచ్చి చూసేసరికి బీరువా పగలగొట్టి ఉండడంతో చోరీ జరిగిన విషయాన్ని స్థానిక పోలీసులు అందజేశారు. ఘటన స్థలాన్ని చేరుకొని చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఖమ్మం నుండి క్లూస్ టీం ఫింగర్ ప్రింట్ నమూనాలను సేకరించారు. దొంగలు ఇంట్లోకి ప్రవేశించి 70 వేల నగదు తో పాటు వెండి పట్టీలు ,బంగారపు ఉంగరము, బంగారపు నల్లపూసల తాడు అపహరణకు తెలియజేశారు. సుమారు మూడు లక్షల రూపాయల వస్తువులు చోరీ గురయ్యాయని బాధితులు పేర్కొన్నారు. బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ములకలపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:

ములకలపల్లి మండలం లో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ని పట్టుకున్నట్లు ఎస్సై మధు ప్రసాద్ తెలిపారు. సాయంత్రం 4 గంటలకు సమయంలో కంపగూడెం క్రాస్ రోడ్ వద్ద పోలీసు లు పెట్రోలింగ్ చేస్తుండగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ను డ్రైవర్ తో సహా పట్టుకొని ములకలపల్లి పిఎస్ లో కేసు నమోదు చేశారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

**-నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**
**-భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్**

భద్రాచలం, ప్రభాతవార్త:
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు సాంప్రదాయంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ తెలిపారు. శుక్రవారం ఏఎస్పీ కార్యాలయంలో అవరణలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, యువకులతో కలిసిఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ .. ఉత్సవ కమిటీ నిర్వహకులు వినాయకుని ఏర్పాట్లు వివరాలను తెలపాలని, పరిసర ప్రాంతాలవారికి ఇబ్బందులు కలగకుండా మంటపాల ఏర్పాటు నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. డీజే అనుమతులు లేవని, 11 రోజులలోగా వినాయకుని నిమజ్జనం చేయాలని, మంటపాల వద్ద నిర్వాహకులు తగుసూచనలు పాటించాలని కోరారు. రాత్రి 11 గంటలలోగా వినాయకుని నిమజ్జనం జరాలని కచ్చితంగా చెప్పారు. ఇతర మతస్తులు ఇబ్బందులకు గురి



కాకుండా పండుగ జరుపుకోవాలని సూచించారు. మంటప ఏర్పాటు విషయంలో అఖండ దీపం విషయంలో జాగ్రత్తలు వహించాలని, వినాయకుని ఏర్పాటు విషయాన్ని పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి అనుమతి పొందాలని ఆయన తెలిపారు. నిబంధనల అతిక్రమించిన, అశాంతి వాతావరణం నెలకొల్పే ప్రయత్నం చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎం.నాగరాజు హాజరయ్యారు.




## వినాయక ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

**భద్రాచలం సీఐ నాగరాజు**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహించదలచిన వారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలని భద్రాచలం సీఐ నాగరాజు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ కమిటీ వారిదే పూర్తి బాధ్యత తీసుకోవాలని, కమిటీ సభ్యుల వివరాలను పోలీస్ స్టేషన్ నందు తప్పనిసరిగా ఇవ్వాలని తెలియజేశారు. అదేవిధంగా పబ్లిక్ ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేయువారు సంబంధిత పంచాయితీ వారి అనుమతి తీసుకోవాలని,సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసేవాళ్ల స్థల యజమాని అనుమతి తప్పనిసరిగా పొందాలని తెలిపారు. విగ్రహాలు ఏర్పాటు చేయు ప్రదేశాలలో ప్రజలకు, ట్రాఫిక్‌కు ఎటువంటి ఆటంకాలు కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలని, పోలీస్ స్టేషన్‌ద్వారా అనుమతి తీసుకుని మాత్రమే మైకులు, సౌండ్ బాక్స్‌లు వంటివి పెట్టుకోవాలని సూచించారు. ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా సౌండ్ పెట్టాలన్నారు. గణేష్ ఉత్సవాలలో డీజీలకు అనుమతి లేదని, ఈ విషయం ప్రతి ఒక్కరూ గమనించాలని అన్నారు. అదేవిధంగా రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని, మండపంలో హుండీలు విలువైన వస్తువులు పెట్టుకున్న ఎడల వాటి పూర్తి బాధ్యత కమిటీ వారే తీసుకోవాలని, విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ అధికారులు నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలని, ఎటువంటి షార్ట్ సరి సర్క్యూటలకు తావు ఇవ్వకుండా లైటింగ్ పెట్టుకోవాలని, ఇతర మతాల వారికి గాని, ప్రార్ధన మందిరాలకు గాని ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, విభేదాలకు చోటు ఇవ్వకుండా శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# ప్రజా పాలనలో పనుల జాతరతో మరింత అభివృద్ధి

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**
**ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే పాయం**

బూర్గంపహాడ్ ,ఆగష్టు 23, ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పనుల జాతరతో మరింత అభివృద్ధి కి నాంది పలికారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయంవెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సందెళ్ల రామాపురంలో ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రారంభం ,మొరంపల్లి బంజర గ్రామంలో రైతు కు ఎం జి ఎన్ ఆర్ ఈజీఎస్ ద్వారా సుమారు 7 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రేకుల షెడ్ ప్రారంభోత్సవం, బూర్గంపహాడ్ గ్రామంలో ని రామాలయం ముందు సుమారు ఎనిమిది లక్షలతో నిర్మించిన సిసి రోడ్ ప్రారంభం, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో సుమారు 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకి వడ్డీ లేని రుణాలు, ఉచిత విద్యుత్ పథకం, సబ్సిడీ గ్యాస్ పథకం, ఇందిరమ్మ ఇల్లు, ఉపాధి హామీ కూలీ మహిళలకు రైతు ఆత్మీయ భరోసా, రైతులకు రైతు భరోసా వంటి ఎన్నో పథకాలు ఇప్పటికే ప్రవేశపెట్టి ప్రతి ఒక్క పథకం ప్రతిఇంటికి ఏదో ఒక రూపంలో గడిచిన సంవత్సరంలో అందించిన ఘనత కాంగ్రెస్



ప్రభుత్వానిది అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల ఊబిలో దించిన మహిళల సంక్షేమమే లక్ష్యంగా ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభించి ఆడపడుచులు రాష్ట్రం అంతా ఎక్కడికి వెళ్ళి నా ఉచితంగా ప్రయాణించే విధంగా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రానివారు అధైర్య పడొద్దు అని దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని భరోసా ఇచ్చారు. దళారుల మాట నమ్మొద్దు అని నేరుగా తన దృష్టికి ఏ సమస్య అయినా తీసుకురావాలని మరోసారి తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ఎంపీడీవో జమలారెడ్డి, తాసిల్దార్ ప్రసాద్, పి ఆర్ డి ఈ వెంకటేశ్వరరావు, పి ఆర్ ఏ ఈ చారి, సిడిపిఓ రేవతి, ఏపీవో విజయలక్ష్మి,పినపాక నియోజకవర్గం బి



బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మంద నాగరాజు, ఎడమ కంటి పిచ్చిరెడ్డి, నాయకులు బాదం రమేష్ రెడ్డి చల్లా వెంకటనారాయణ, యువజన నాయకులు భజన ప్రసాద్, కైపు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ యువజన అధ్యక్షులు నిమ్మల హరీష్ , నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దుణుకు రాము, సా రెడ్డి అశోక్ రెడ్డి, బిజ్జం వెంకటేశ్వర రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి,శనగ కిషోర్, చిప్పా రాజు ,దాసరి సాంబ, గాదె వెంకటేశ్వర రెడ్డి, చిలంకూరి భాస్కరరావు, పాలెం లక్ష్మిరెడ్డి, దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి, చంచలపు శ్రీనివాసరావు, పూజారి సర్వేశ్వరరావు, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్లుబాధితులకు అందజేత

బూర్గంపహాడ్, ఆగష్టు 23, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కారణాలతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు ను బాధితులకు ఎస్ఐ మేడా ప్రసాద్ శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో అందజేశారు. పోగొట్టుకున్న ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను త్వరితగతిన రికవరీ చేయొచ్చని ఆయన తెలిపారు. రికవరీ ద్వారా తమ ఫోన్లను తిరిగి అప్పగించిన ఎస్ఐ,పోలీసులకు భాదితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆసియా కప్ భారత జట్టుకు మేనేజర్‌గా తెలుగోడు

**-భీమవరానికి చెందిన ప్రశాంత్ నియామకం**
**-హర్షం వక్తం చేసిన తెలుగు ప్రజలు క్రీడా అభిమానులు బంధుమిత్రులు**

చర్ల, ఆగష్టు 22, ( ప్రభాతవార్త ) :



ఆసియా కప్ టీ20 టోర్నీలో బరిలోకి దిగనున్న భారత జట్టుకు తెలుగువాడైన పీవీఆర్ ప్రశాంత్ మేనేజర్ గా నియమితులయ్యారు. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుండి 28 వరకు ఈ టోర్నీ జరగనుంది. భీమవరం ఎంఎల్ ఏ ఆంజనేయులు కుమారుడే ప్రశాంత్.. గతంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఉపాధ్యక్షుడిగా సేవలందించారు. 1997లో టీమ్ ఇండియా వెస్టిండీస్ పర్యటనలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ డీవీ సుబ్బా రావు వ్యవహరించారు. మళ్లీ ఇన్నేళ్లకు తెలుగోడికి అవకాశం దక్కింది. ప్రశాంత్ నియామకంపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చెందిన క్రీడా కారులు క్రీడాభిమానులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఏజన్సీ ప్రాంతమైన చర్లకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఇర్రంకి రామారావు ఉదయ్ ప్రభాకర్ ల మేనల్లుడు ప్రశాంత్ అరుదైన పదవి దక్కడం ఇక్కడ వారికి ఎంతో గర్వకారణం ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

## దుమ్ముగూడెం ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు చేపట్టిన వెంకటప్పయ్య



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌కు స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో)గా వెంకటప్పయ్య శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. వెంకటప్పయ్య తెలంగాణ పోలీస్ 2014 బ్యాచ్ సబ్‌ఇన్స్పెక్టర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించారు. గతంలో ఆయన చర్ల, బూర్గంపాడు, మరియు దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లలో సబ్‌ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించి తాజాగా దుమ్ముగూడెంలో సబ్‌ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న సమయంలోనే ఆయనకు ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి లభించింది.ఈ సందర్భంగా వెంకటప్పయ్య మాట్లాడుతూ.. తన అనుభవంతో దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లో నేర నియంత్రణ, ప్రజా భద్రత, మరియు సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా 130 సవరణ బిల్లు -బీఎస్పీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 130 రాజ్యాంగ సవరణ బిల్లు ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారే ప్రమాదం ఉందని బహుజన్ సమాజ్ పార్టీ ఈ రాజ్యాంగ సవరణ బిల్లును సమర్థించడం లేదని ఆ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కొండా ప్రమోద్ శుక్రవారం ఓ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. నేరం నిరూపణ కాకుండానే శిక్ష అమలు జరపాలనే ఆలోచన సరైంది కాదని, పాలక ప్రభుత్వాలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ బిల్లుని వాడుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. కావున దేశ ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగం ప్రయోజనాల రీత్యా ప్రభుత్వం దీనిని పునఃపరిశీలించాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తా

**-ఎంఎల్ ఏ వెంకట్రావు**



చర్ల, ఆగష్టు 22,( ప్రభాతవార్త ) :
ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని ఎంఎల్ ఏ వెంకట్రావు అన్నారు.శుక్రవారం చర్ల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని నెలకొన్న ప్రతి సమస్య పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు.ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యల సాధనకు కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక కుంకుమార్చన

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం పట్టణంలోని శాంతినగర్‌లో వేంచేసిన శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో చివరి శుక్రవారం సందర్భంగా సామూహికంగా కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళల తరలివచ్చి అమ్మవారిని కోరికలు నెరవేర్చమని వారు కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. ఆలయ కమిటీ తరపున వారికి కుంకుమ, పూజా సామాగ్రిని అందించారు.

# బార్ అసోసియేషన్ తరపున ఘన సన్మానం




**కొత్తగూడెం లీగల్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం న్యాయమూర్తులుగా నియమితులైన కాటూరి బిందు, గుగులోతు గిరిజనాయక్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. వసంత్ మాట్లాడుతూ... కష్టపడి చదువుకుని జీవితంలో ఎదగడం సాధ్యమని, శ్రమిస్తే విజయఫలితాలు తప్పక వస్తాయని, ఈ ఇద్దరు న్యాయమూర్తులు దానికి మిన్నైన ఉదాహరణ అని అభినందనలు తెలిపారు. అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో సమానంగా ముందుకు రావడం హర్షణీయమని, ఇద్దరు మహిళలు న్యాయమూర్తులుగా నియమితులవడం గర్వకారణమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కే. కవిత, జూనియర్ సివిల్ జడ్జి కే. సాయి శ్రీ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. రవికుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జే. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, కే. చిన్నికృష్ణ, అడపాల మహాలక్ష్మి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మీ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# 11 అడుగుల భారీ కొండచిలువను పట్టిన ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ సభ్యులు

**రుద్రంపూర్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతంపూర్ కాలనీలో నివాసం ఉంటున్న రాజు ఇంట్లో తను పెంచుకుంటున్న కోళ్ల బోనులోకి 11 అడుగుల కొండచిలువ చేరి పెద్ద కోడిపుంజును మింగేసి చుట్టుకుని పడుకుంది. యజమాని రాజు ఉదయం కోళ్లను విప్పాలని చూసేసరికి కొండచిలువ ఉండగా భయాందోళనకు గురయ్యాడు. వెంటనే ప్రాణదార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ సభ్యులు మహేష్ దత్తు లకు చెప్పడంతో వెంటనే వెళ్లి చాకచక్యంగా కొండచిలువను బంధించి వారికి దాని గురించి వివరించారు. అనంతరం దానిని దట్టమైన అడవిలో విడిచిపెట్టారు ఈ సందర్భంగా ప్రాణధార ట్రస్ట్ అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ... కొండ చిలువలు అంతరించిపోతున్న వన్యప్రాణుల జాబితాలో ఉన్నాయి అని, విష రహిత సర్పాలని, మనుషులకు హాని చేయవని అవి కనిపిస్తే చంపకుండా గమనిస్తూ సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# గిరిజన గ్రామాలకు సోలార్ స్ట్రీట్ లైట్లు పంపిణీ

**- పాల్గొన్న డైరెక్టర్ (పీపీ), ఏరియా జీఎంలు**

**రుద్రంపూర్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఏరియాలో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో బాగంగా పాలవాగు, గడ్డిగుట్ట, జగ్గారం మరియు మర్రిగూడెం గ్రామాలలో నివాసం ఉంటున్న గుత్తి కోయ తెగకు చెందిన ప్రజలు సోలార్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్ పంపిణీ చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డైరెక్టర్ (పి పి) కే.వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజులు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ అందిస్తున్న సోలార్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్‌లను తీసుకొని ఎక్కడ వాటి అవసరత ఉన్న ప్రదేశాలలో అమర్చుకొని వాడుకోవలసినదిగా తెలియజేయడం జరిగింది. ఇంకా రాబోవు రోజులలో కూడా కార్పొరేట్ సామాజిక బాధ్యతలో బాగంగా ఇలాంటి కార్యక్రమాలను సింగరేణి సంస్థ అందించడంలో ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అభ్యర్థన మేరకు సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం డైరెక్టర్ (పి పి) కే. వెంకటేశ్వర్లు సహకారంతో ఈ రోజు 12 (పన్నెండు) సోలార్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్ పంపిణీ కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిదిగా విచ్చేసిన డైరెక్టర్ (పి పి) శ్రీ కే. వెంకటేశ్వర్లు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 2 టౌన్ సిఐ డి. ప్రతాప్ ప్రత్యేక చొరవతో ఈ నాలుగు గ్రామాలకు సోలార్ ఎల్ఈడి స్ట్రీట్‌లైట్ పంపిణీ చేయడం జరిగిందని, వారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు నూతనంగా అనుమతులు వచ్చిన వీకే కోల్ మైన్ సైట్‌ను సంబంధిత అధికారులతో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి జిఎం గారితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జే.గట్టయ్య, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జీ.వి.కోటిరెడ్డి, ఏజీఎం (ఫైనాన్స్) కే. హన సుమలత, డిజిఎం (పర్సనల్) జీ.వి. మోహన్ రావు మరియు జిఎం కార్యాలయంలోని వివిధ విభాగాల అధిపతులు ఇతర అధికారులు, సిబ్బంది యూనియన్ ప్రతినిధులు, కొత్తగూడెం చుట్టుపక్కల గ్రామాల అయినా పాలవాగు, గడ్డిగుట్ట, జగ్గారం, మర్రిగూడెంలు పాల్గొన్నారు.

# ప్రపంచానికే ఆదర్శంగా అద్భుత నిర్మాణం



**- తెలంగాణ ఖ్యాతిని పెంచేలా యూనివర్సిటీ నిర్మాణం**

**- మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ**

**- దేశానికి తలమానికంగా నిలవాలి**

**- అత్యాధునిక సౌకర్యాలతో 300 ఎకరాలలో నిర్మాణం**

**- అన్ని మౌళికసదుపాయాలతో యూనివర్సిటీ ప్లాన్**

**- త్వరలోనే సీఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభోత్సవ వేడుక**

**- అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**

**కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:**

ప్రపంచానికే మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీని (కొత్తగూడెం) ఆదర్శంగా నిర్మించేలా అద్భుత ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో ప్రముఖ ఆర్కిటెక్ ఉష రూపొందించిన కొత్తగూడెం మన్మోహన్‌సింగ్ ఎర్త్‌సైన్సెస్ యూనివర్సిటీ నిర్మాణ ప్లాన్‌ను వైస్ ఛాన్స్‌లర్ యోగితారాణా ఇతర అధికారులతో కలిసి మంత్రి తుమ్మల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచానికే తెలంగాణ రాష్ట్రంలోని మన్మోహన్ సింగ్ యూనివర్సిటీ తలమానికంగా నిలిచేలా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పద్ధతులతో, అన్ని మౌళిక సదుపాయాలతో యూనివర్సిటీ నిర్మించేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎక్కడ కూడా లోటుపాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాలతో పకడ్బందీగా ప్లాన్ ను రూపొందించాలని మంత్రి సూచించారు. విద్యార్థులు, లెక్చరర్లు అసౌకర్యం లేకుండా విశాలమైన తరగతి గదులు, హాస్టళ్లు, గ్రంథాలయాలను నిర్మించాలన్నారు. ఆర్కిటెక్ తయారు చేసిన డిజైన్లను ముఖ్యమంత్రికి త్వరలోనే చూపించి, ఆయన ఆదేశాలకు అనుగుణంగా డిజైన్లను ఆమోదం తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే ప్రారంభోత్సవ వేడుక నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. మీదుగా ఈ విషయమై భద్రాద్రి కొత్తగూడం కలెక్టర్ తో మాస్టర్ ప్లాన్ గురించి మంత్రి మాట్లాడారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న భవనాలలోనే తాత్కాలికంగా తరగతులు నిర్వహించాలని, హాస్టల్ భవనాలకు మరమ్మత్తులు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. 3 సంవత్సరాలలో యూనివర్సిటీ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ దేశంలోనే మొట్టమొదటి యూనివర్సిటీ అని.. ఇది తెలంగాణ రాష్ట్రానికే కాకుండా, దేశానికే తలమానికంగా ఆకర్షణీయమైన డిజైన్లతో దీనిని నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ 300 ఎకరాల విశాల ప్రాంతంలో రూపుదిద్దుకొని, అత్యున్నత ప్రమాణాలతో వేలాది మందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారనుందని మంత్రి పేర్కొన్నారు. ఈ యూనివర్సిటీ ద్వారా వేలాది మంది యువ శాస్త్రవేత్తల దేశ భవిష్యత్తుకు బాటలు వేసే అవకాశం ఏర్పడుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ నిర్మాణంతో వేలాదిమంది విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారుచేసే అవకాశాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు.



**- మంత్రి తుమ్మల ప్రత్యేక కృషి...**

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడంలో మంత్రి తుమ్మల కృషి అపారం. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు ఆయన శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చడంలో కీలక భూమిక పోషించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుకు ముఖ్యమంత్రిని ఒప్పించి కృతకృత్యులయ్యారు. ప్రపంచానికే తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయం కీర్తి ప్రతిష్టలు చాటేలా మంత్రి తుమ్మల విశేష కృషి చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ఒప్పించి విశ్వవిద్యాలయంగా మార్చడంలో, బిల్లు ఆమోదించడంలో తుమ్మల చూపిన చొరవ మరువలేనిది. ఖమ్మం జిల్లా ప్రతిష్టను ప్రపంచానికి చాటి చెప్పేలా విశ్వవిద్యాలయాన్ని నిర్మించాలనే దృఢ సంకల్పంతో మంత్రి తుమ్మల అలుపెరుగని పోరు చేస్తున్నారు.

# విద్యార్థులకు అవగాహన

**ములకలపల్లి, ఆగష్టు 22 ప్రభాతవార్త :** ములకలపల్లి గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో తిమ్మంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చైల్డ్ సేఫ్ గార్డింగ్ పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ ఉదయ మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలపై బాలబాలికలకు అవగాహన కల్పించారు. పిల్లలు తమ భద్రత కోసం ఎలాంటి స్పర్శలు సురక్షితమైనవో, ఎలాంటి స్పర్శలు హానికరమో గుర్తించుకోవాలని ఆమె తెలియజేశారు. ఎప్పుడైనా అసౌకర్యం కలిగితే వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో బాలల హక్కులు, రక్షణ, భద్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించుకునే మార్గాలపై కూడా మార్గదర్శకత్వం అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ యం శంకర్, సిబంది పాల్గొన్నారు.



## రామచంద్ర కాలేజీలో ఎన్సీసీ ఎన్రోల్మెంట్ డ్రైవ్

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 22 – ప్రభాతవార్త:**

కొత్తగూడెంలోని స్థానిక రామచంద్ర డిగ్రీ కళాశాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి ఎన్సిసి ఎన్రోల్మెంట్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది. ఎన్సిసి ఎన్రోల్మెంట్ టెస్ట్‌కు వివిధ కళాశాల నుండి 217 మంది విద్యార్థులు హాజరుకావడం జరిగింది. ఎన్రోల్మెంట్ నిర్వహణకు సంబంధించి 11 తెలంగాణ బెటాలియన్ ఖమ్మం కమాండింగ్ ఆఫీసర్ కల్నల్, భద్ర, ఏవో కల్నల్ నవీన్ యాదవ్‌ల ఆధ్వర్యంలో ఫిజికల్ టెస్ట్, రిటర్న్ ఎగ్జామ్, ఇంటర్వ్యూస్ ద్వారా డిగ్రీలో ఎన్సిసి బి సర్టిఫికెట్ ఎంపికలు జరిగాయి, ఈ కార్యక్రమంలో రామచంద్ర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. పద్మ, ఎన్సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ శ్రీలత, డాక్టర్



పూర్ణచంద్రరావు, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ గుడిపాటి మధు, ఆర్మీ ఆఫీసర్స్ వివిధ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## యువకుడి ప్రాణం తీసిన అసత్య ప్రచారం

**- ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య**

**- సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులకు ఫిర్యాదు**

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 22 – ప్రభాతవార్త:**

తనకు సంబంధం లేని విషయంలో తన ప్రమేయం ఉందంటూ ఊరంతా అసత్య ప్రచారం చేయడంతో పాటు బెదిరింపులకు పాల్పడుతుండటంతో మనస్థాపానికి గురైన యువకుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... లక్ష్మీదేవిపల్లి మండలంలోని బంగారుచెలక గ్రామపంచాయతీ పరిధిలోని పాత బంగారుచెలక గ్రామానికి చెందిన కోడిరెక్కల సుధీర్ (24) శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. పాత బంగారుచెలక గ్రామంలో ఓ అక్రమ సంబంధం విషయం సుధీర్‌కి



తెలుసంటూ.. అదే గ్రామానికి చెందిన మరో నలుగురు వ్యక్తులు సుధీర్ పై తరచూ అసత్య ప్రచారం చేయడంతో పాటు బెదిరింపులకు పాల్పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. బెదిరింపులకు పాల్పడిన వారి పేర్లను సూసైడ్ నోట్లో రాసి మరి సుధీర్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు... నా చావుకు కారణం వీరేనని సూసైడ్ లేఖలో రాశాడు. దీంతో సుధీర్ తండ్రి లక్ష్మీదేవి పల్లి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై లక్ష్మీదేవి పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుధీర్ మృతదేహానికి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారు. ఈ సంఘటనలో ఓ పార్టీకి సంబంధించిన నాయకులు రాజీ యత్నాలు తో పాటు సూసైడ్ నోట్లో ఉన్న వారి పేర్లు తొలగించే ప్రయత్నాలు సైతం పోలీస్ స్టేషన్లో జరుగుతున్నట్లు సమాచారం.

## త్రివేణిలో భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 22 – ప్రభాతవార్త:**

స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాల ప్రాంగణంలో శ్రావణమాసపు నాల్గవ శుక్రవారం పురస్కరించుకొని విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం వారు అత్యంత భక్తి ప్రపత్తులతో పూజలు నిర్వహించారు. త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులు సదా మన అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్‌సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, పాల్గొన్నారు.



## క్రీడా పాఠశాలకు ఎంపికైన తరుణసాయికు ఎమ్మెల్యే ఆదినారాయణ అభినందనలు

**- జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు**

**- విద్యార్థిని భవిష్యత్తుకు మంచి పునాది అవుతోంది**

**- ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్**

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

తెలంగాణలో ఉత్తమ క్రీడా పాఠశాలగా గుర్తింపు పొందిన హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో విద్యాభ్యాసంకు ఎంపికైన విద్యార్థిని ఒరుగంటి తరుణసాయిను ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో పాటు పలువురు అభినందించారు. అన్నపురెడ్డిపల్లి మండలం, అబ్బుగూడెం గ్రామానికి చెందిన ఒరుగంటి హుస్సేన్, పద్మ దంపతుల కుమార్తె తరుణసాయి. అబ్బుగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల్లో విద్యను అభ్యసిస్తూ క్రీడా పోటీల్లో రాణించి. హకీంపేట క్రీడా పాఠశాల్లో విద్యాభ్యాసంకు ఎంపికైంది.క్రీడాకారిణి తరుణసాయి ను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అభినందించారు.విద్యార్థిని తన ప్రతిభను మరింత మెరుగుపరుచుకొని జాతీయస్థాయిలో రాణించి.రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని పలువురు ఆకాంక్షించారు.విద్యార్థిని భవిష్యత్తుకు మంచి



పునాది అవుతోందని.ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు.తరుణ సాయి స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశం పొందడం.అందరు గర్వించదగిన విషయమని. గ్రామస్తుడు కొత్తూరు వెంకటేశ్వరరావు స్పష్టం చేసి అభినందించారు.తరుణసాయిను ప్రోత్సహించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు, స్థానిక నాయకులకు, గ్రామస్తులకు విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, రమేష్, వీరు, నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మండలంలో పనుల జాతర ప్రారంభం

**- హాజరైన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**ములకలపల్లి. ఆగస్టు 22 ప్రభాతవార్త :**

ములకలపల్లి మండలంలో పనుల జాతర కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లాంచనంగా ప్రారంభించారు. మండలంలోని రామచంద్రాపురం, చాపరాలపల్లి, గుట్ట గూడెం, మాదారం, ములకలపల్లి, జగన్నాధపురం, పాతగంగారం పంచాయతీలలో పర్యటించి సిసిరోడ్లు, క్యాటిల్ షెడ్లు, మ్యాజిక్ షాక్ ఫిట్లు, మునగ ప్లాంటేషన్లు, కల్వర్టులు, బోరు మోటర్లు తదితర పనులకు ఆయన ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేశారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని అన్నపురెడ్డిపల్లి, అశ్వారావుపేట, దమ్మపేట మూడు మండలాల పీఠర్టీయు



నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా రెండు మండలాల అధికారులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం...

**- పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల**

**పాల్వంచ టౌన్, ఆగస్టు 22 – ప్రభాతవార్త:**



గ్రామీణ ప్రాంతాల,గ్రామాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో శుక్రవారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం తోగ్గూడెం గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పనుల జాతర 2025 కార్యక్రమాల్లో భాగంగా ఇందిరా మహిళా శక్తి,ఉపాధి భరోసా ద్వారా పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కంపోస్ట్ గుంతలు,కోళ్ళ ఫారాలు నిర్మించుకోవాలని సూచించారు. రైతులు హార్టికల్చర్, ప్లాంటేషన్ ఫారంపొందు నిర్మాణాలు ఊట కుంటలు పొలాలకు బాటలు వేసుకోవడానికి అవకాశం ఉంది కాబట్టి ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు.

**- పలు పనులకు శ్రీకారం చుట్టిన కొత్వాల...**

గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా జగన్నాధపురం,తోగ్గూడెం గ్రామపంచాయతీలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు నాడకాంపోస్టు నిర్మాణం,ఇంకుడు గుంతల నిర్మాణం పశువుల షెడ్లు కోళ్ల ఫారం పనులకు కొత్వాల భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీవో పోరండ్ల రంగా ఈసీ పుల్లయ్య, కార్యదర్శులు రవి, క్షేత్ర, టెక్నికల్ అసిస్టెంట్స్ శ్రీను, సుజాత, శంకర్, లక్ష్మీ, మాజీ జడ్పిటిసి సభ్యులు మాలోతు నందా నాయక్,పెద్దమ్మ గుడి డైరెక్టర్ భూక్య గిరిప్రసాద్,కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, కొండం పుల్లయ్య, బానోత్ బాలాజీ, భూక్య ప్రసాద్,లావణ్య చందూలాల్,ధర్మసోత్ బాబురావు, బానోత్ చందూలాల్,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

**పాల్వంచ టౌన్, ఆగస్టు 22 – ప్రభాతవార్త:**



పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఖాసిం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పాల్వంచ వెంకటేశ్వర థియేటర్‌లో నిరుపేద వికలాంగులకు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తైక్వాండో ప్లేయర్ సింధు తపస్వి చేతులమీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. సింధు మాట్లాడుతూ... ఖాసిం ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు అలాగే పాకల పాటి రోశయ్య చౌదరి మాట్లాడుతూ ఖాసిం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పెదబాబు పాకలపాటి రోశయ్య చౌదరి రామ్మోహన్ రెడ్డి బ్రహ్మం సాయి తేజ నయీమ్ లఘుపతి రసూల్ భాష భాను మల్లికార్జున్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి: ఎంఈఓ

బోనకల్, ప్రభాతవార్త :



నాణ్యమైన భోజనాన్ని అందించాలని అందించాలని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎం



జె పి గురుకుల విద్యాలయంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, భోజనశాలను, కూరగాయలను, బియ్యాన్ని ఆయన పరిశీలించారు. గురుకుల విద్యాలయంలో పూర్తిస్థాయి సౌకర్యాలు లేవని దీనివల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఎంఈఓ స్పందిస్తూ.. విద్యాలయంలో కావాల్సిన వసతులు, వనరుల కల్పనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ లింగం కిరణ్మయి, సిబ్బంది పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క ఫోటో గోడ గడియారాల పంపిణీ

**- ముదిగొండలో స్ఫూర్తిదాయకం**

ముదిగొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త:

ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో ప్రతి కార్యకర్త గుమ్మంలో తమ అభిమాన నాయకుడు, అభివృద్ధి ప్రదాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఫోటోతో ముద్రించిన గోడ గడియారాలు ప్రతి ఇంటికి కాంగ్రెస్ గ్రామ నాయకుడు కళ్యాణ రాంబాబు కార్యకర్తలతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధిలో ముందంజ చూపిన భట్టి విక్రమార్కకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. నాయకుని నిస్వార్థ సేవ, ప్రజల సమస్యలపై ఆత్మీయ దృష్టి, కేరాఫ్ రాజకీయ శైలి కార్యకర్తలను ఉత్సాహ పరుస్తుందని బాణాపురం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కళ్యాణం రాంబాబు అన్నారు. కార్యకర్తల స్వంత ఇంటిలో భట్టి విక్రమార్క ఫోటోతో



కూడిన గోడ గడియారం పొందిన ప్రతి కార్యకర్త "మన నాయకుడు మనతో నేరుగా, ప్రతీ పనిలో పర్యవేక్షణ చేస్తూ, అభివృద్ధికి పునాది వేస్తున్నాడు" అని ఆనందం వ్యక్తం చేశారు. అని ఈ కార్యక్రమం ద్వారా భట్టి విక్రమార్క ప్రజల మధ్య మరింత ఆత్మీయతను సృష్టించారని, ప్రతి ఇంటిలో విజయం, స్ఫూర్తి ప్రతీకగా నిలిచిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ గోడ గడియాల పంపిణీ కార్యక్రమం కళ్యాణం రాంబాబు, మరికంటి బాబు, తోట వెంకన్న, బిందు దాసు, కర్నే విజయ్,కర్నే లక్ష్మయ్య, చెట్టు బూసి, మరికంటి నాగేశ్వరరావు, తమ్మార్పు వెంకయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నేత చల్లా వెంకటరెడ్డి మృతి

చింతకాని, ప్రభాతవార్త ఆగస్టు 22:

మండల పరిధిలోని పందిళ్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గ్రామ మాజీ పోలీస్ పటేల్ చల్ల వెంకటరెడ్డి అలియాస్ పటేల్ వెంకటరెడ్డి అనారోగ్య కారణంతో శుక్రవారం మృతి చెందారు. పటేల్ వెంకటరెడ్డి భౌతిక కాయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు సందర్శించి నివాళులర్పించారు. వెంకటరెడ్డి మనవడు చల్లా భద్రారెడ్డిని ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. పందిళ్ళపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, మండల నాయకులు ఒర్సు వీరభద్రం, గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్, బొప్పారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే అలీం, నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు, బందెల నాగార్జున, ఇనుకుళ్ళ నాగసురారెడ్డి,



వాకా కనకా రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు వత్సవాయి జానకి రాములు, సిపిఐ నాయకులు మండే రామలింగయ్య, మండే కృష్ణయ్య చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, నకులూరి సొందులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## ముత్తారం గ్రామంలో పోలీస్ అవగాహన సదస్సు

ముదిగొండ ప్రభాతవార్త, ఆగస్టు 22:



ముత్తారం గ్రామంలో సైబర్ నేరాలు, దొంగతనాలపై అవగాహన సదస్సు శుక్రవారం ఎస్సై గుమ్మడి హరిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడింది. ఎస్ హెచ్ ఓ సీఐ వడ్డేపల్లి మురళి సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువతకు సైబర్ నేరాల నుండి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మోసాల నుంచి అప్రమత్తంగా ఉండే మార్గాలను ఎస్సై హరిత వివరించారు. అంతేకాక, గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, హెల్మెట్ ధరించడం, వినాయక చవితి సందర్భంగా శాంతియుతంగా ఉండడం, యువత గంజాయి లేదా మత్తులో బయట కనిపిస్తే 1909, 100 నంబర్లకు ఫోన్ చేయడం, మోటార్లు, కరెంటు వైర్లు వంటి దొంగతనాలపై పోలీస్ శాఖ దృష్టి పెట్టడం వంటి సూచనలను కూడా ఎస్సై హరిత ఇచ్చారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఏఎస్ఐ సాంబశివరావు, కానిస్టేబుల్స్ అంజి, కృష్ణ, శివ, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

## మహిళలు చదువుల్లో రాణించాలి

**- ఓపెన్ టెన్త్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ**

**- సద్వినియోగం చేసుకోవాలంటు హితవు...**

**- మహిళా సమితి సమావేశంలో డిపిఎం శ్రీనివాసరావు**

చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 22 :



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రత్యేకంగా చదువుల్లో ముందు ఉంటేనే మహిళా అభివృద్ధి సాధ్యమవుతుందని డిఆర్డిఏ డిపిఎం శ్రీనివాసరావు తెలిపారు స్థానిక చింతకాని ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా శుక్రవారం హాజరయ్యారు ఈ సందర్భంగా డిపిఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ సమైక్యలలో ఉన్న మహిళలందరూ విద్య అనేది మూడో నేత్రమని విద్య మహిళా సాధికారతకు తోడ్పడుతుందని ఆయన అన్నారు ఒక్కొక్క గ్రామ సమైక్య నుంచి 20 మంది మహిళలు వరకు చదువుపై అవగాహన కల్పించి చదువుకునే ఆలోచన ఆసక్తి ఉన్నవారు ఓపెన్ టెన్త్ ,ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు శ్రీ చైతన్య విద్యాలయం సిబ్బంది స్వీకరణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు చింతకాని ,బోనకల్ మండలాలకు సంబంధించిన శ్రీ చైతన్య విద్యాలయం తూటీకుంట్ల అందుబాటులో ఉందని వారన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాలయం కరస్పాండెంట్ షేక్ హుస్సేన్ ఐకెపి ఎపిఎం నాగ పుల్లారావు సీసీలు భాస్కర్ ,నరేందర్ రెడ్డి , అనురాధ ఆయా గ్రామాల వివోఏలు గ్రామ సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## మండలంలోని ఉపాధి హామీ పనులను ప్రారంభించిన ఎంపీడీవో

బోనకల్, ప్రభాతవార్త :



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర2 కార్యక్రమం క్రింద గురువారంమండలంలోని 22 గ్రామపంచాయతీలలో పనుల ప్రారంభించారు, కొత్త పనులకు శంకుస్థాపనలకు శంకుస్థాపన చేశారు . ఈ కార్యక్రమంలో భాగంగా రావినూతల గ్రామపంచాయతీలోఎంపీడీవో శ్రీమతి ఆర్ . రమాదేవి ఆధ్వర్యంలో (2) క్యాటిల్ షెడ్లను ప్రారంభోత్సవం చేసి వాటి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయనైనది మరియు హార్టికల్చర్ డ్రాగన్ ఫ్రూట్.వర్కు చెక్కు పంపిణీ, కొత్త క్యాటిల్ షెడ్లు శంకుస్థాపన చేయనైనది అలాగే వికలాంగులకు, వయోజనులకు, మల్టీ పర్పస్ వర్కర్లకు సన్మానము చేసి గ్రామసభ నిర్వహించడం జరిగింది. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలోని కార్యక్రమాలలో ఎంపీ ఓ. శాస్త్రి. ఏపీఒ. ఈసీ. టెక్నికల్ అసిస్టెంట్స్. పంచాయతీ కార్యదర్శులు. పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- అనుమతులతో పాటు నిబంధనలను పాటించాలి**

**- మధిర పట్టణ సీఐ దోమల రమేష్**



మధిర ఆగస్టు 22 ప్రభాతవార్త :

మధిర పట్టణ సర్కిల్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పట్టణ సీఐ దోమల రమేష్ కోరారు. శుక్రవారం గణేష్ విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి కమిటీల బాధ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. మధిర టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు నిర్వహించదలచిన వారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. తప్పనిసరిగా ప్రైవేట్ స్థలాలలో మాత్రమే విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని పబ్లిక్ స్థలాలలో విగ్రహాలను ఏర్పాటు చేసి ఇబ్బందులు కలగజేయరాదని, ఇందుకు సంబంధించి ముందస్తు అనుమతుల తో పాటు విద్యుత్ శాఖ నుండి అనుమతులను పొందాలని సూచించారు. ప్రతి మండపం వద్ద కమిటీ సభ్యులు అన్ని భద్రత చర్యలను చేపట్టాలని ఎటువంటి విలువైన వస్తువులను హుండీలను మండపం వద్ద ఉంచరాదని సూచన చేశారు. అలాగే ఊరేగింపులు చేసే క్రమంలో నవరాత్రి ఉత్సవాల సమయంలో భారీ సౌండ్ లను కలిగించే డీజేలను అనుమతించడం లేదని రాత్రి 10 గంటల తర్వాత మండపాల వద్ద ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించరాదని సీఐ సూచించారు. ప్రతి మండప కమిటీకి సంబంధించి బాధ్యుల వివరాలు ఫోన్ నెంబర్లు పోలీస్ స్టేషన్లో అందజేయాలని, మండపం ఏర్పాటు నుండి నిమజ్జనం వరకు ఎటువంటి ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తకుండా భక్తిపార వశ్యంతో కూడిన కార్యక్రమాల నిర్వహణతో వినాయక నవరాత్రుల ఉత్సవాలు పూర్తయ్యే విధంగా కమిటీలు బాధ్యత వహించాలని పోలీస్ శాఖ కు సహకరించాలని సీఐ కోరారు.

# పంతుళ్ళకు పదోన్నతుల పంట

-నెరవేరిన చిరకాల వాంఛ

-ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి కృషితో మార్గం సుగమం

-హర్షం వ్యక్తం చేసిన పీఆర్‌టీయూ బృందం


ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఎన్నో ఏళ్ళుగా బడి పంతుళ్ళు ఎదురుచూసిన చిరకాల స్వప్నం నెరవేరింది...! ఎట్టకేలకు పంతుళ్ళకు పదోన్నతులు వరిస్తున్నాయి...! ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి కృషితో మార్గం సుగమం అయ్యింది...! ఈ సందర్భంగా పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గం హర్షం వ్యక్తం చేస్తుంది...! వివరాలలోకి వెళితే..

రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ బదిలీలు, పదోన్నతులు ప్రక్రియ దోబూచులాడుతూ పదోన్నతుల గురించి బుధవారం హై కోర్టు స్టే ఎత్తివేయడంతో పదోన్నతులకు అడ్డంకి తొలగింది. అందులో భాగంగా గురువారం అపీల్స్ ఎంచుకోగా సాయంత్రానికి ప్రమోషన్ ఆడర్స్ ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి. శుక్రవారం నాడు ఉదయం అందరూ హుటాహుటిన వెళ్ళి తమ తమ పాఠశాలల్లో చేరారు. సుమారు మల్టీ జోన్ -1లో 491 మంది, జోన్ -2లో 411 మంది మొత్తం 902 మంది గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌లుగా పదోన్నతులు పొందారు. అదేవిధంగా 2324 మంది టీచర్స్ ఎస్‌జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు కల్పించనున్నారు. ఈ తరుణంలో 641 మంది ఎస్‌జీటీలకు పీఎస్‌హెచ్‌ఎంగా పదోన్నతులు లభించనుంది. మొత్తం మీద 3867 మందికు లబ్ది చేకూరనుంది.

-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి కృషి ఫలితంతోనే పదోన్నతులు లభించాయి

-తన్నీరు శ్రీనివాస్, ధనికొండ శ్రీనివాస్


తన్నీరు శ్రీనివాస్


ధనికొండ శ్రీనివాస్

ఎన్నో యేండ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల గురించి కృషి చేస్తుండగా ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు గెలిచిన తరువాత ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి పదోన్నతుల గురించి ఒప్పించడం జరిగింది. అన్నట్లుగానే శుక్రవారం నాడు గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ (జీహెచ్‌ఎం), జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చేరారు. అదేవిధంగా స్కూల్ అసిస్టెంట్, ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్ పోస్టులు కూడా నేడు రేపటిలోగా పూర్తి కానున్నాయని ఒక సందర్భంలో పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు ధనికొండ శ్రీనివాస్‌లు పేర్కొన్నారు.

# సింగరేణి బొగ్గు భారమవుతుంది

- ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది

- ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 22 :

ఉత్పత్తి వ్యయం పెరగడంతో సింగరేణి బొగ్గును అధికధరకు అమ్మాల్సి వస్తుందని కోలిండియాతో పాటు ఇతర బొగ్గు రంగ పరిశ్రమలతో పోల్చుకుంటే సింగరేణి బొగ్గు అధికధర ఉండడం మూలంగా వినియోగదారుల నుంచి వ్యతిరేకత పెరుగుతుందని, ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని మార్కెటింగ్ రంగాన్ని మెరుగుపరచుకునే విధంగా మల్టీడిపార్టుమెంటల్ టీమ్స్ ద్వారా కార్మికులను అప్రమత్తం చేసి సింగరేణి మనుగడను కాపాడుకోవడం కోసం సీఅండ్‌ఎండీ ఎన్.బలరాంనాయక్ సూచనల మేరకు ప్రణాళికలు సిద్ధం చేశామని మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు. శుక్రవారం ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మల్టీడిపార్టుమెంటల్ టీమ్స్ ఏరియాలో ఈ నెల 26 నుంచి 29వరకు చేపట్టనున్న కార్యక్రమాల గురించి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. 2024-25 ఆర్థికసంవత్సరంలో సింగరేణి సాధించిన విజయాలతో పాటు 2025-26లో సాధించబోయే కంపెనీ లక్ష్యాలకు సంబంధించి పూర్తి నివేదిక అందించారు. బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీయుటలో ఎదురవుతున్న సవాళ్లను వాటిని అధిగమించేందుకు అన్ని డిపార్టుమెంట్ల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవడం, వాటి ఆచరణలో భాగంగా కార్మికుల వద్దకు వెళ్లి వివరించి లక్ష్యసాధనలో సమిష్టికృషి కోసం చేపట్టవలసిన చర్యలను వివరించేందుకు మూడురోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానంగా సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తికి పెరుగుతున్న భారం గురించి కార్మికులను చైతన్యపరిచి ఉత్పత్తి వ్యయం పెరగడానికి కారణాలుగా ఉన్న భారీయంత్ర వినియోగ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు మల్టీడిపార్టుమెంటల్ టీమ్స్ పర్యటన ఖచ్చితంగా ఉపయోగపడుతుందని జీఎం తెలిపారు. రూ.5నుంచి రూ.30కోట్ల వరకు వెచ్చించి సింగరేణి సంస్థ కోసం ఉత్పత్తి లక్ష్యసాధన కోసం కొనుగోలుచేసిన భారీయంత్రాల వినియోగం గరిష్టంగా 19.7గంటలు రోజువారీగా అందుబాటులో ఉండగా సింగరేణి వ్యాప్తంగా ఇది కేవలం 12.7గంటలకు మాత్రమే పరిమితవడం వల్ల ఉత్పత్తి వ్యయం భారీగా పెరిగి బొగ్గు ఉత్పత్తి రంగంలో ఉన్నటువంటి మిగిలిన సంస్థలతో పోటీగా మార్కెట్‌లో నిలవలేక పోతున్నామని జీఎం ఆవేదన వ్యక్తం చేశారు. జీవిత కాలంపాటు 37.5 శాతం సదరు గనుల నుంచి రాయల్టీ రూపంలో సింగరేణికి వచ్చే విధంగా టెండర్ కోట్‌చేసిన సింగరేణి సంస్థ భవిష్యత్తులో సోలార్‌తో పాటు విండ్, జియోథర్మల్, అమ్మోనియం నైట్రేట్ ఉత్పత్తి, బ్యాటరీ ఎనర్జీ సిస్టం, పంప్‌డ్‌స్టోరేజ్ ప్లాంట్స్ రంగాలవైపు పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ఏదిఏమైనప్పటికీ సింగరేణి సంస్థ ఉత్పత్తి సామర్థ్యం మరింత పెరిగి వ్యయం తగ్గించే దిశగా ముందుకు వెళ్లాలంటే యంత్రవినియోగ సామర్థ్యంలో ఉన్నలోటు 7గంటల వ్యయాన్ని 3గంటలకు కుదించి వినియోగసామర్థ్యం మరో 4గంటలు పెంచితే మరో 20లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఆదిశగా మల్టీడిపార్టుమెంటల్ టీమ్స్ అన్ని గనులు, శాఖల వద్ద కార్మికులను, అధికారులను సంసిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి, మణుగూరు, పీకేఓసీ పీవోలు చంద్రశేఖర్, లక్ష్మీపతిగౌడ్, ఏజీఎం(ఐఈడీ) రాంబాబు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజు, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# వార్త ఎఫెక్ట్

- కదిలిన విద్యుత్ అధికారులు

- పోల్ నిర్మాణం, లైన్ మరమ్మత్తులు పూర్తి చేసిన వైనం..

- హర్షం వ్యక్తం చేసిన రైతులు

చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 22 :

విద్యుత్ శాఖ మంత్రి ఇలాఖలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్నారని.. 16 రోజులుగా పాతర్లపాడు నుంచి గోవిందపురం ఎల్ గ్రామాలకు వెళ్లే దారిలో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభంను మట్టి లారీ డీ కొట్టడంతో



విరిగిపోయి రైతన్నలకు విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు గురవుతున్న పట్టించుకోవటం లేదనే విషయంపై ఈ నెల 22వ తేదీన జాతీయ "వార్త" దినపత్రికలో నిర్లక్ష్యపు నీడలో విద్యుత్ అధికారులు అనే వార్తా కథనము ప్రచురించిన సంగతి తెలిసిందే దీంతో స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం విరిగిపోయిన



విద్యుత్ స్తంభం తొలగించి నూతన విద్యుత్ పోలు నిర్మాణం చేపట్టి లైన్ మరమ్మత్తులు చేసి విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా విద్యుత్ సరఫరా చేయటం జరిగిందని నాగులవంచ సబ్ స్టేషన్ ఏ.ఈ ఉమామహేశ్వరి తెలిపారు దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు

# మధిర హిందూ స్మశాన వాటిక దొంక స్థలాల స్వాధీనం

- ఆక్రమిత స్థలంలో భవన నిర్మాణదారులకు నోటీసులు

- హద్దుల మేరకు మున్సిపల్ శాఖకు అప్పగించిన తాసిల్దార్



మధిర ఆగస్టు 22 ప్రభాతవార్త :

మధిర పట్టణంలోని హిందూ స్మశాన వాటిక(వైకుంఠధామం) ప్రభుత్వ దొంకలో ఆక్రమణలకు గురైన స్థలాలను శుక్రవారం రెవిన్యూ అధికారులు మున్సిపల్ అధికారులకు అప్పగించారు. హిందూ స్మశాన వాటికకు సంబంధించి 2158 గజాల భూమి, ప్రభుత్వం దొంగ పరిధిలోని 3245 గజాల స్థలాన్ని మున్సిపల్ యంత్రంగానికి స్వాధీనం చేశారు. శుక్రవారం పై స్థలాలలో గతంలో జిల్లా సర్వే అధికారి తో కలిసి రెవిన్యూ మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా చేపట్టిన సర్వే ఆధారంగా పై రెండు స్థలాలకు సంబంధించి ఆక్రమణలో ఉన్న భూమిని గుర్తించి హద్దులను వేయడం జరిగింది. ఆక్రమణదారులు గా ఉన్న వారికి నోటీసులు జారీ చేయడం నిర్ణీత గడువులోగా సమాధానాలను ఇవ్వాలని కోరడం ఏడాది ఫిబ్రవరి చివరి వారంలో జరిగిన సంగతి తెలిసిందే. కాగా ఈ భూములలో రెండు విద్యా సంస్థలకు సంబంధించి ఆక్రమించిన స్థలంలో భవన నిర్మాణాలు ఉండటం తో భవన నిర్మాణదారులకు జిల్లా కలెక్టర్ తో పాటు బాధ్యులైన అధికారులకు నివేదికల ద్వారా వివరించడం జరిగింది. కాగా స్మశాన వాటిక, దొంక స్థలాలకు సంబంధించి, భవనాల ఆక్రమణలో ఉన్న స్థలాలను కూడా స్వాధీనం చేసుకునేందుకు గాను చర్యలు చేపట్టాలని, హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ వైకుంఠధామంలాగా మధిర పట్టణంలో వైకుంఠధామాన్ని అభివృద్ధి పరచాలని నాలుగు రోజుల క్రితం మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హైదరాబాదులో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ రెవిన్యూ యంత్రాంగాలకు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశంతో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, జిల్లా పరిధిలోని పలు మండలాల నుంచి వచ్చిన సర్వేర్ల తో కలిసి గతంలో నిర్దేశించిన హద్దులకు సరిపోల్చుతూ మరో మారు సర్వే నిర్వహించి మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ కు ఓపెన్ ప్లాట్స్ గా ఉన్న భూమిని స్వాధీనం పరిచారు. కాగా హిందూ స్మశాన వాటికకు సంబంధించి ఆక్రమణలో ఉన్న భూమిలో గుర్తించిన ఆక్రమణదారులు గా ఉన్న వారిలో 14 మంది బీపీఎల్ కుటుంబాలకు సంబంధించిన వారిగా ఉండడం, వారి స్వాధీనంలో 1747 గజాల భూమి ఉండడంతో వీరికి సంబంధించిన వివరాలతో నివేదికను జిల్లా కలెక్టర్కు అందించడం జరిగిందని వీటిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తాసిల్దారు వెల్లడించారు. అలాగే ఆక్రమిత భూముల్లో నిర్మాణాలు చేపట్టిన నారాయణ స్కూల్, మిలీనియం స్కూల్ తో పాటు మరో బహుళ అంతస్తుల భవనానికి సంబంధించి సదరు యజమానులకు భవనాలను ఖాళీ చేసి స్వాధీన పరచాలని (ఎవిక్షన్) నోటీసులు జారీ చేయనున్నట్లు తాసిల్దార్ వెల్లడించారు. కాగా ఎట్టకేలకు ఆక్రమణలకు గురైన హిందూ స్మశాన వాటిక, దొంక భూములను అధికారులు స్వాధీనం చేసుకునే చర్యలు చెప్పడంతో కొన్ని వర్గాలు మినహా ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా ఆక్రమణదారులందరినీ ఒకే రీతిన పరిగణలోకి తీసుకొని భూములను స్వాధీనం చేసుకోవాలని, కొందరికి మినహాయింపు మరికొందరికి సానుకూలంగా వ్యవహరించే పరిస్థితులు ఉత్పన్నం కారాదని స్థానికులు కోరుతున్నారు. రాజకీయాలకతీతంగా విలువైన ప్రభుత్వ భూములను స్వాధీనం చూసుకొని బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం చేపట్టుకున్న అనేకమంది కబ్జాదారుల కోరల్లో ఉన్న ప్రభుత్వ దొంక భూములు రికార్డుల్లో ఉన్న ప్రభుత్వ అస్సైన్మెంట్ భూములను కూడా తక్షణమే రికార్డుల ఆధారంగా గుర్తించి స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు చేపట్టాలని పలు రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు.

# ఆకట్టుకున్న పద్మశ్రీ గరికిపాటి నరసింహారావు ప్రవచనాలు

**- ఎస్‌బిఐటిలో ముగిసిన ఓరియంటేషన్ కార్యక్రమం**

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 22, ప్రభాతవార్త:**





స్థానిక స్వర్ణభారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బిఐటి) అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సహస్ర అవధాని పద్మశ్రీ గరికిపాటి నరసింహారావు ముఖ్య అతిధిగా పాల్గొని˘ కృత్రిమ మేధా యుగములో ఇంజనీరింగ్ విద్య "అనే అంశంపై మాట్లాడారు. కృత్రిమ మేధను మీట ద్వార నియంత్రిచవచ్చు కాని మనిషి యొక్క మనసును నియంత్రిచడం క్లిష్టమైనదని తనకు తానుగ కూడా అదుపు చేయలేని స్థితిలో ఉంటుందని, మంచి అలవాట్ల అభ్యాసంతోనే అది సాధ్యమని, దుర్వ్యసనాల వల్ల నిజ జీవితంలో సంబంధాలు, ఆప్యాయతలు కోల్పోతామని, భావి పౌరులుగా వాటిపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.క్రృత్రిమ మేథను బానిసగా చేసుకొని జాగ్రత్తగా సమాచారా సాంకేతికతను పెంపొందించుకోవడానికి,విద్యాభివృద్ధికి సమాజభివృద్ధికి తోడ్పడాలని,క్రృత్రిమ మేథకు బానిసగా మారకూడదని, క్రృత్రిమ మేథ యుగంలో సర్వర్ సమస్య తలెత్తితే వ్యవస్థ అంతా స్తంభించి పోతుందని, మానవ మేధస్సు పూర్తిగా దానిపైన ఆధారపడ కూడదని తెలిపారు.తల్లిదండ్రులు కూడా పిల్లల ఆసక్తి ఆలోచనలకు అనుగుణంగా వారిని వివిధ రంగాలలో ప్రోత్సాహించాలని, ఏ మంత్రానికి ఉపయోగపడని అక్షరము ఉండదని అదే విధంగా దేనికి పనికి రాని మనిషి కూడ ఉండడని తెలియజేశారు.సంపాదనే ద్యేయంగా ఇంజనీరింగ్ విభాగలను ఎంచుకోకుండా తమ మేధస్సుకు మనసుకు అనుగుణమైన రంగాలను ఎంచుకోవడం ద్వారా ఆత్మ సంతృప్తి కలుగుతుందని, కష్టపడకుండా సంపాదించాలనే చెడు ధోరణి కి యువత ఆకర్షితులు అవుతున్నారని తద్వారా కృత్రిమ మేధ యుగములో సైబర్ దోపిడీకి బలవుతున్నారని, సోషల్ మీడియా ద్వారా పావు వంతు ఉపకారం ఉంటే ముప్పావు వంతు అపకారం తలపెడుతుందని, ఈ ప్రస్తుత కృత్రిమ మేధ యుగం లో అవసరం మేరకు మాత్రమే మొబైల్ వాడకం ఉండాలని, మధ్యేమార్గం గా ఉంచుకొని నైపుణ్యాలను పెంచుకోవాలని, ప్రకృతి కి దగ్గరగా ఉండడం ద్వారా ప్రశాంతత ను పొంది వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గండాల కృష్ణ మాట్లాడుతూ, తమ కళాశాల ను ఎంచుకున్న తల్లితండ్రులకు, విద్యార్థులకు అభినందనలు తెలియజెసారు. తమపై ఉంచిన నమ్మకానిని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తామని, తదనుగుణంగ ప్రణాళిక లను సిద్ధం చేస్తామని తెలిపారు. విద్యార్థుల వృత్తి నైపున్యాలను పెంచడానికి ఇన్ఫోసిస్, విప్రో, ఐబియం, ఐ సిటి, టాస్క్ అకాడమీ మొదలగు వివిధ కంపెనీలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డా++జి.ధాత్రి తెలిపారు. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి ఉద్యోగ ర్హత పొందేవిధంగా తీర్చి దిద్దేల తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా ప్రపంచ పోకడలకు అనుగణంగ విధ్యార్దులకు శిక్షణను అందిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ జి.రాజ్ కుమార్ తెలిపారు. జ్ఞానం తో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలి అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, హెచ్.ఒ.డి.లు, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.



## మెగా రక్తదాన శిబిరం

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 22 ప్రభాతవార్త:**

మెగాస్టార్ పద్మ విభూషణ్ చిరంజీవి గారి జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం బర్త్డే కేకును కట్ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి ఎల్ సందీప్ కుమార్ గారు పాల్గొన్నారు ఖమ్మం జిల్లా చిరంజీవి అధ్యక్షులు గుండాల వీరేష్ గౌడ్,గంగిశెట్టి శ్రీనివాస్, కొమరగిరి ఉపేందర్ చౌదరి, రేఖల లక్ష్మణ్ గౌడ్, సిరిచంద్ర సాయి మరియు మెగా అభిమానులు అంజి ,బాబు, అరుణ్ కుమార్, భాను,పవన్ ,చంద్ర పాల్గొన్నారు. రక్తదాతలకు బ్లడ్ బ్యాంక్ నుంచి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.చిరంజీవి యువత తరపున రక్తదాతలకు మరియు జిల్లా బ్లడ్ బ్యాంక్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.




# లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**- పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి**

**- ప్రతి పాడి పశువుకు బీమా సౌకర్యం కల్పించాలి**

**- పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత**

**అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, ఆగస్టు 22, ప్రభాతవార్త :**



లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ శుక్రవారం పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ప్రస్తుతం మొదటి విడతలో 125 సభ్యులకు 2 పశువులు చొప్పున పాడి పశువులు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. పాడి పశువుల కొనుగోలు కోసం కొనుగోలు కమిటి లబ్దిదారులతో కలిసి వెళ్ళాలని, అక్కడ 2 నుంచి 3 రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నందున వసతి కోసం ముందస్తు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాడి పశువులు ఎక్కడి నుండి కొనుగోలు చేస్తాం, ఎంతకు కొనుగోలు చేస్తాం, రవాణా కు అయ్యే ఖర్చు, భీమా వంటి సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారులకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాలని, దీనికి అనుగుణంగా పాడి పశువుల కొనుగోలు ప్రాంతాలను గుర్తించాలని అన్నారు. జిల్లాలో ఉన్న వాతావరణం కు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూ.చ. తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని, కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కే. నవీన్ బాబు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

**ఖమ్మం కల్చరల్ ఆగస్టు 22 ప్రభాతవార్త :**



శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం భక్తి , శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది . ప్రతి సంవత్సరం జరుపుకునే విధంగా సాంప్రదాయంతో ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా జరిగింది . ఈ సందర్భంగా విభాగ అధ్యక్షులు శ్రీ దేవాకి వాసుదేవరావు ప్రసంగిస్తూ ప్రతి తల్లి తన కుటుంబానికి గురువుగా మారి మంచి విలువలను నాటి సమాజాన్ని సుసంస్క ృతంగా తీర్చిదిద్దాలని సూచించారు . పూజా కార్యక్రమాన్ని సంపూర్ణ సంప్రదాయ పద్ధతిలో పూజారి శ్రీ శ్రిధర శర్మ నిర్వహించారు . ఆయన మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో ఇలాంటి పవిత్ర కార్యక్రమాలను నిర్వహిస్తూ, విద్యార్థులు మరియు సమాజంలో దేశభక్తి , భారతీయ సంస్క ృతిని పెంపొందిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ రామకృష్ణ విద్యాలయం అని అన్నారు . అనంతరం విభాగ కార్యదర్శి శ్రీ కరవది వెంకట శ్రీనివాసరావు , పాఠశాల అధ్యక్షురాలు శ్రీమతి దేవాకి రూపావతి హాజరై వ్రతంలో పాల్గొన్న స్త్రీమూర్తులకు శుభాకాంక్షలు తెలిపారు . భక్తి , ఆధ్యాత్మికత , సాంప్రదాయ సౌరభాలతో కూడిన ఈ వ్రత మహోత్సవంలో సమృద్ధి , శాంతి , సౌభాగ్యం కోసం స్త్రీమూర్తుల సమూహ ప్రార్ధనలు ప్రతిధ్వనించాయి . అలాగే శ్రీమతి కొంపెర్ల సురేఖ , శ్రీమతి కరి స్వర్ణలత , శ్రీ యాచా రామకృష్ణరావు కూడా కార్యక్రమానికి విచ్చేశారు . 130 మందికి పైగా మాతృమూర్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ వ్రతాన్ని విజయవంతం చేశారు .

## ఘనంగా పద్మ భూషణ్ గ్రహీత మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 22 ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం నగరం లో ఉన్నటువంటి మున్నూరు కాపు భవన్ నందు పద్మ భూషణ్ గ్రహీత మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమం లో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర , జిల్లా , నగర నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కాపు సంఘం రాష్ట్ర నాయకులు శెట్టి రంగారావు, పొదిల రవికుమార్, మెంతుల శ్రీశైలం, పసుపులేటి దేవేందర్, పూర్ణ తదితర మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



# సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## - ఏమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 22:**

సంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. పనుల జాతర కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నూతన అంగన్వాడి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ జితేశ్. వి. పాటిల్ తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. నియోజవర్గ అభివృద్ధి, గ్రామాలలో మోలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. గ్రామాలలో అంతర్గత రహదారులు, తాగునీరు, సాగునీటి వనరుల నిర్మాణానికి ప్రాధాన్యత నిస్తున్నామని తెలిపారు. అదేవిదంగా విద్య,వైద్య సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పేదల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేసిందని అందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ గ్రామసభల్లో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీలు,ఏపీవోలు, పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని గతేడాది చేపట్టిన జీపీ, అంగన్వాడీ భవనాలు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, ఉద్యానవనాలు, సోక్ పిట్స్,ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, సిగ్రిగేషన్ షెడ్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్లు,పశువుల కొట్టాలు,కోళ్ల షెడ్లు తదితర పనుల వివరాలతోపాటు ఆయా పనులు చేపట్టడం వలన గ్రామంలోని ప్రజలకు కలిగిన ప్రయోజనాలను వివరించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో అత్యధిక రోజులు పని చేసిన కూలీలను,దివ్యాంగ కూలీలను, మల్టీపర్పస్ వర్కర్లను సన్మానించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు, తహసీల్దార్ గోపాల కృష్ణ, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య, మణుగూరు తాసిల్దార్ అద్దంకి నరేష్ ,వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పనులు జాతర గ్రామసభ

## - ఉపాధి పనిని ఉపయోగించుకోవాలి

## - ఎంపీవో ముత్యాలరావు

**అశ్వాపురం,ప్రభాతవార్త,ఆగస్టు22 :**

పనుల జాతర గ్రామ సభల సందర్భంగా గొందిగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ జి ముత్యాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2025 26 సంవత్సరంలో జరిగే ఉపాధిహామీ పనుల గురించి వివరించి ప్రజలకు చెప్పారు. అదే విధంగా గ్రామపంచాయతీలో జరిగే ప్రతి రైతు వారి పనినీ ఉపాధి హామీ ద్వారా ఉపయోగించుకోవాలని ప్రజలకు తెలియపరిచారు. పనులు జాతర లో భాగంగా పామాయిల్ తోట సాగు ప్రారంభించారు. అదేవిధంగా గ్రామపంచాయతీలోని మల్టీ పర్పస్ వర్కర్లకు సన్మానం చేసిఇటీవల గొందిగూడెం గ్రామపంచాయతీలో బండ్ల రాంబాబు,రమణ దంపతుల ప్రథమ పుత్రిక బండ్ల భాను శ్రీ ఐఐటి లో సీటు సాధించినందుకు స్పెషల్ ఆఫీసర్ మరియు గ్రామస్తులు ల చేత సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి



మధు స్కూల్ ప్రిన్సిపల్ శాంతన్ కుమార్ ,సర్వేశ్వరరావు టెక్నికల్ అసిస్టెంట్ వెంకట్,పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలకు గురైతే 1930కి ఫోన్ చేయండి

## - ఇ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు

**పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 22:**

యువత సైబర్ నేరాల బారిన పడకూడదని ప్రతి ఒక్కరికి సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఇ బయ్యారం సి ఐ వెంకటేశ్వరరావు సూచించారు. ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో శుక్రవారం సైబర్ నేరాలపై ఎస్ ఐ సురేష్ తో కలిసి ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సైబర్ నేరాలపై కనీస అవగాహన కలిగి సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఫోన్ లో 1930 నెంబర్ భద్రపరుచుకోవాలన్నారు. 1930 నంబర్ ఆన్లైన్ మోసాలు జరిగినప్పుడు వెంటనే ఫిర్యాదు చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. 1930 అనే



ప్రత్యేక హెల్ప్లైన్ నంబర్ ప్రజల సౌలభ్యం కోసం 24 గంటలూ, వారంలో 7 రోజులూ అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సురేష్,సిబ్బంది పాల్గొన్నారు

# శ్రద్ధాంజలి ఘటించిన బిఆర్ఎస్ నాయకులు

**అశ్వాపురం,ప్రభాతవార్త,ఆగస్టు22:**

అశ్వాపురం మండలం జగ్గారం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ,పార్టీ నాయకులు సున్నం రాంబాబు మాతృమూర్తి సున్నం సమ్మక్కఅనారోగ్యంతో మరణించారనే విషయం తెలుసుకుని వారి స్వగృహనముకు వెళ్లి వారి పార్దివ దేహానికి బిఆర్ఎస్ మండల నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తురుమలగూడెం గ్రామ పంచాయతీ లో బానోత్ భద్రమ్మ పార్దివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,కందుల కృష్ణార్జున



రావునియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్,మొగిళ్ల వీరారెడ్డి,నక్కనబోయిన పాపారావు,చిలక వెంకట్రామయ్య,చుంచు రామూర్తి లంకెల రమేష్,బొల్లు సతీష్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చల్ల రాజేష్ ,బిసి సెల్ అధ్యక్షులు బాగోతపు సతీష్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 22:**

సినీ నటుడు,మెగాస్టార్ చిరంజీవి 70 వ పుట్టినరోజు వేడుకలను చిరంజీవి అభిమాన సంఘం మండల అధ్యక్షుడు మడిపల్లి రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్ సి కాలనీ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు మడిపల్లి సతీష్, శెట్టిపల్లి శేఖర్, మిర్యాల బాలకృష్ణ, బోగవతపు సతీష్, గిద్దె నరసింహారావు, మచ్చ మధు, మడిపల్లి విజయలక్ష్మి, శెట్టిపల్లి సునీత, గద్దల శ్రావణి, ఇసంపల్లి



ఈశ్వరమ్మ, మడిపల్లి సాదిక్, గద్దల వినయ్, నిఖిల్, గద్దల శ్రీలత,అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు




# మొండికుంటకు వన్నె తెచ్చిన విద్యార్థి

## - పిహెచ్‌డీ పట్టా పొందిన సాయి సుధీర్

**ఆశ్వాపురం ప్రభాతవార్త, ఆగస్టు 22 :**



అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామానికి చెందిన కల్లెం సాయి సుధీర్ రెడ్డి ఉస్మానియా యూనివర్శిటీ వాణిజ్య శాస్త్రంలో పీహెచ్.డి పట్టా పొందాడు. ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మరియు ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందాడు. ఉస్మానియా యూనివర్శిటీ వాణిజ్య శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో పీహెచ్.డి పూర్తి చేశాడు. మొండికుంట గ్రామానికి చెందిన కల్లెం మంజుల ఇంద్రారెడ్డి కుమారుడైన కల్లెం సాయి సుధీర్ రెడ్డికి ఈ సందర్భంగా బంధువులు, మిత్రులు, గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు22 :** అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఊరూరా పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం మండలంలో పలురకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని దమ్మక్కపేట గ్రామపంచాయతీలో ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన రూ. 2.99లక్షలతో చేపట్టనున్న పౌల్ట్రీషెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం తోగ్గూడెం గ్రామపంచాయతీ పరిధిలో సీఎస్ఈ కాంప్లెక్స్ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. తొలుత శ్రీసమ్మక్క -సారలమ్మలను దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మండల మహిళాఅధ్యక్షురాలు సౌజన్య, పల్లం నాగేశ్వరరావు, ఎండీ రహీంపాష, జి.నాగేశ్వరరావు, టి.సాంబ, సీతయ్య, రవీందర్‌రెడ్డి, కొర్సా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల అరెస్టు సరైనది కాదు



ఇల్లందు అర్బన్, ఆగస్ట్ 22, ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుల అరెస్టు సరికాదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాదిగ జేఏసీ భద్రాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి మాదిగ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు చేసి, ప్రాణాలర్పించి కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో అస్తిత్వ ఆత్మగౌరవం కాపాడడం గురించి మాట్లాడితే అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆవేదన వ్యక్తం చేశారు. గుజరాతి, మార్వాడి, రాజస్థాన్, నార్త్ ఇండియన్ పెట్టుబడి దారి వ్యాపార వర్గాలు తెలంగాణలో పట్టణం నుండి పల్లె వరకు విస్తరించి తెలంగాణ ప్రజలకు ఉపాధి లేకుండా చేస్తున్న ఈ మార్వాడి వ్యాపార పెట్టుబడిదారుల కల్తీ వ్యాపారాలు, మోసపూరితమైన వ్యాపారాలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతిని ధ్వంసం చేస్తున్న మార్వాడి పెట్టుబడిదారుల నుండి తెలంగాణ అస్తిత్వ, ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవడానికి మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ పిడమర్తి రవి, డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్, విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా సంఘ నాయకులను అరెస్టు చేయడాన్ని యావత్ తెలంగాణ సమాజం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మార్వాడీలకు కొమ్ము కాస్తూ పెత్తందారులు ఉద్యమకారులు, మార్వాడి గో బ్యాక్ నార్త్ ఇండియన్స్ గో బ్యాక్ ఉద్యమాన్ని ఆపాలని చూస్తే తెలంగాణ ఉద్యమానికి గుండెకాయ అయినా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ నుండి మార్వాడి గో బ్యాక్ ఉద్యమం చేయాల్సి వస్తుందని తెలిపారు. అరెస్టు చేసిన తెలంగాణ ఉద్యమకారులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పోలీస్ నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్దలతో గణేష్ నవ రాత్రులు జరుపుకుందాం.

**- కొత్తగూడెం టూటౌన్ సీఐ ప్రతాప్**



కొత్తగూడెం క్రైం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:

పోలీసులు సూచించిన నిబంధనలను పాటిస్తూ భక్తి శ్రద్దలతో గణేష్ నవ రాత్రులను జరుపుకుందామని టూ టౌన్ సీఐ ప్రతాప్ నిర్వాహకులకు తెలిపారు. రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని టూ టౌన్ పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాల నిర్వాహకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. గణేష్ నవ రాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలపై టూ టౌన్ సీఐ పలు సూచనలు చేస్తూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్ సైట్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్దులు, చదువుకునే విద్యార్ధులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు, ఇసుక ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడంపేకాట ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని టూ టౌన్ సీఐ ప్రతాప్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ ఐ కిషోర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి



చుంచుపల్లి, ఆగస్టు 22 - ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలంలో ప్రభుత్వ ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.బిజెపి జిల్లా అధ్యక్షుల బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్ అధ్యక్షత వహించగా, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొనగంటి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బడే రమేష్, ఖమ్మం పార్లమెంట్ కోకన్వీనర్ జల్లారపు శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపార్టీ రవీందర్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎండి సలీం, ఓబీసీ మోర్చా మండల నాయకుడు యాదగిరి, పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్, జనరల్ సెక్రటరీ గుంపుల మహేష్, పట్టణ జనరల్ సెక్రటరీ కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి నోముల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బుర్ర సతీష్, రతన్లాల్ పాసి, యువ మోర్చా, సోషల్ మీడియా కన్వీనర్ కోల హరీష్, బిజెపి నాయకులు సొప్పరి క్రాంతి, శివ, మహంకాళి శంకర్, తారక రాజు, తాతపూడి అనిల్ ముట్టడిలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు గళమెత్తి ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## సీపీఐ రాష్ట్ర మహాసభలో పాల్గొన్న మండల నాయకులు



చుంచుపల్లి, ఆగస్టు 22 - ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, గాజుల రామారంలోని మహారాజ గార్డెన్స్‌లో 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ రోజు ముగింపు కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు వీరాస్వామి, సలిగంటి శ్రీనివాస్, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ యూనియన్ (ఏఐటీయూసీ) వంగా వెంకట్, సిపిఐ నాయకులు రాంచందర్, తోట రాజు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## సింగరేణి పుట్టిల్లు ఇల్లందును బతికించండి

**- జిఎల్ బికెఎస్ రాష్ట్ర కోశాధికారి బయ్యా వరప్రసాద్**

ఇల్లందు అర్బన్, ఆగస్టు 23, ప్రభాతవార్త :



బొగ్గు గనులకు పుట్టినిల్లు అయిన ఇల్లందు ను కనుమరుగు చేసేందుకు స్థానిక అధికారులు కుట్ర పన్నుతున్నారని ఇఫ్టు అనుబంధ జిఎల్బి కేఎస్ రాష్ట్ర కోశాధికారి బయ వరప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణలో ఏడుజిల్లాలు, ఆంధ్రప్రాంతం,ఒరిస్సాలలో సైతం గనులు నిర్వహిస్తుందని ఖనిజ నిక్షేపాలఅన్వేషణ కు ఉత్సాహంగా ఉందని ఇలాంటి స్థితిలో సింగరేణి పుట్టిల్లు అయిన ఇల్లందు మనుగడను నిలబెట్టేందుకు సిద్ధం కావాలని తమ గొప్ప ల కోసం ఉన్నతాధికారుల మెప్పు కోసం ఇల్లందును సహజ మరణానికి గురి చేస్తున్నారని ఇప్పటికైనా ఇల్లందు మనుగడను కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇల్లందు బొగ్గు గనులు వేలాది మంది కార్మికులతో కళ కలలాడుతూ ఉండేదని అధికా రులు తమ వ్యక్తిగత ప్రతిష్ట కోసం ప్రణాళిక లేకుండా చేస్తు న్న నిర్వాహకం కారణంగా ఇల్లందు మనుగడ ప్రమాద కరంగా మారిందని నేడు ఇల్లందు స్మశానాన్న గుర్తు చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇల్లందు మనుగడకు పూసపల్లి, గుండాల,కోయగూడెం పరిసర ప్రాంతాలలో నూతన బొగ్గు గనుల తవ్వకాలను సత్వరమే ప్రారంభించినట్లయితే ఇల్లందు ఏరియాకు మనుగడ ఉంటుందని ఆయన అన్నారు. అధికార యంత్రాంగం తమ వ్యక్తిగత ప్రతిష్ట కోసం ఉత్పత్తి దాహంతో కీర్తి ప్రతిష్టల కోసం ఇల్లందు ఏరియాలో స్మశానంగా మార్చవద్దని ఇల్లందును బతికించేందుకు నూతన బావులు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.కార్మికులను స్థానికంగా సర్దుబాటు చేయాలి ఇల్లందులో జేకే ఓపెన్ కాస్ట్ మూసివేతకు సిద్ధం చేస్తున్నా రని అక్కడ పనిచేస్తున్న కార్మికులను సర్దుబాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.బొగ్గు గనులకు పుట్టిల్లు అయిన ఇల్లందు పరిరక్షణ కోసం యాజమాన్యం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా కలిసివచ్చే కార్మిక సంఘాలతో ఉద్యమాలను నిర్మిస్తామని చేస్తామని ఆయన అన్నారు.ఈ సమావేశంలో యూనియన్ నాయకులు పోశం బాబు, కొప్పుల శ్రీనివాస్,కొండపల్లి శ్రీనివాస్,మోహన్ రావు, బయ్యా వరప్రసాద్,ఇఫ్టు ఏరియా కార్యదర్శి రావూరి ఉపేందర్ రావు,ఇఫ్టు జిల్లా అధ్యక్షులు సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

## మండల, జోనల్ స్థాయి క్రీడల నిర్వహణ..

ఇల్లందు టౌన్, ఆగస్ట్ 22, ప్రభాతవార్త:

సెప్టెంబర్ 2, 3 తేదీలలో మండల స్థాయి, సెప్టెంబర్ 9, 10 తేదీలలో జోనల్ స్థాయి క్రీడలను నిర్వహించనున్నట్లు ఇల్లందు, గుండాల, ఆళ్లపల్లి యంఈఓ లు ఉమాశంకర్, కె కాంతారావులు తెలిపారు. శుక్రవారం జరిగిన పీడీ డైరెక్టర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జోనల్ స్థాయి క్రీడలను జెకె కాలనీ బ్లాక్ డైమండ్ స్టేడియంలో నిర్వహించన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పిహెచ్ఎస్ (గర్ల్స్) హెచ్ యం రాంబాబు, పిడి లు పాల్గొన్నారు.



## మండలంలో జిల్లా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు



దమ్మపేట, ఆగష్టు 22 (ప్రభాతవార్త):
జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని మందలపల్లి సోషల్‌వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం జిల్లా



అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగాహాజరైన సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ కె వెంకటేశ్వర్లు, అశ్వారావుపేటసిఐ నాగరాజులు పాల్గొని జెండా ఊపి పరుగుపందెం పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా అథ్లెట్లు రాష్ట్ర స్థాయిలో చాంపియన్‌లుగానిలవాలని చిన్న వయస్సు నుండి పిల్లలని క్రీడల పట్ల తల్లితండ్రులప్రోత్సహాన్ని ఇవ్వటం అభిందనీయమని, అదేస్పూర్తి తో ముందుకుసాగాలన్నారు. సిఐ మాట్లడుతూ క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందించటానికితనవంతు కృషి ఎప్పుడు ఉంటుందని అన్నారు. ఎస్ఐ సాయి కిషోర్‌రెడ్డిమాట్లాడుతూ ఒక జిల్లా అథ్లెటు అంతర్జాతీయ జాతీయ స్థాయి పతకాలు సాధించటంద్వారా జిల్లాకు మంచి గుర్తింపువస్తుందన్నారు. జిల్లా లో గిరిజనబాలబాలికల క్రీడలలో మంచి ప్రతిభ కలిగి ఉన్నారని వారిని క్రీడలవైపునడిపించాలని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్‌ను కొరారు. అనంతరం పోటీలలోవిజేతలకు మెడల్స్, సర్టిఫికెట్‌లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె మహిధర్, జిల్లా కోచ్ పినాగేందర్, జన్ను, గిరి ప్రసాద్, మల్లికార్జున, శ్వేత, ఎర్రయ్య పిడి లుసున్నం రామరావు, గొపాల్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



అశ్వారావుపేట రూరల్, ఆగష్టు 22 (ప్రభాతవార్త):
ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణపేర్కొన్నారు. శుక్రవారం పనుల జాతర 2025లో భాగంగా అశ్వారావుపేట మండలంలోరూ.56.18లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యేప్రారంభించారు. మండలంలోని రెడ్డిగూడెం, తిరుమలకుంట, మామిళ్ళవారిగూడెం, ఆసుపాక, ఊట్లపల్లి, వినాయకపురం, వాగొడ్డుగూడెం, కేశప్పగూడెం, జమ్మిగూడెం, అచ్యుతాపురం గ్రామాలలో సిసి రోడ్లు, పశువుల పాకలు, సోక్ పిట్‌లుప్రారంభించి మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోముందుకు తీసుకువెళ్లడమే తన లక్ష ్యమని జారె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నా యకులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కోరారు.

## ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై చర్య తీసుకోవాలి

మర్రిగూడ,22ఆగష్టు,(ప్రభాతవార్త):
ప్రభుత్వ నిధులను దుర్వినియోగపరిచినవారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు,చింతపల్లి మాజీ అధ్యక్షుడు మద్ది విఠల్‌రెడ్డి జిల్లా సంబంధిత అధికారులను కోరారు.ఆ గ్రామంలో నకిలీ ఇంకుడుగుంతలను నిర్మించడంవల్ల లక్షలుపైగా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయ్యాయని అన్నారు. నామమాత్రంగా ఇంకుడుగుంతలను నిర్మించి పురవీధుల్లో నిరుపయోగంగా మారాయని,అంతర్గతరోడ్లలో మురికి వాడలుగామారి కంపు కొడుతున్నాయని,దాంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు.

## ఆర్థిక స్వావలంభనే లక్ష్యం కమీషనర్ నాగరాజు



అశ్వారావుపేట రూరల్, ఆగష్టు 22 (ప్రభాతవార్త):
ప్రజలను చైతన్యపరచి ఆర్థిక స్వావలంభనే తమ లక్ష ్యమని మున్సిపల్ కమీషనర్‌బి నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వీధివ్యాపారుల మెప్మా రీసోర్స్‌పర్సన్ సభ్యులతో సిఐ నాగరాజుతో కలిసి సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వీధివ్యాపారులనుగుర్తించి గ్రూపులుగా ఏర్పాటు చేసి ఒక్కో గ్రూపు సభ్యులకు రూ.10వేలుఇచ్చి అప్పులేని వ్యాపారం నిర్వహించేందుకు ప్రోత్సహించడంజరుగుతుందన్నారు. మున్సిపాలిటీని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచడంలోసమిష్టి కృషితో ముందుకు వెళదామని, బహిరంగ ప్రదేశాలలో చెత్తవేస్తే కఠినచర్యలు తప్పవని అందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆహారంవిషయంలో కల్తీ చేస్తే అట్టి వ్యాపారులపై ఉక్కుపాదం మోపడం ఖాయమనిహెచ్చరించారు. కుక్కలు, కోతల సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలుచేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మాసభ్యులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో కరెంట్ కష్టాలు

### ఎప్పుడు పోతుందో..! ఎప్పుడు వస్తుందో

### అర్థంకాని పరిస్థితి

### అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజల ఇక్కట్లు

దమ్మపేట, ఆగష్టు 22 (ప్రభాతవార్త):
ఒక పక్క అధికార ప్రభుత్వం ఒక్క నిమిషం కూడా కరెంట్ కోతలు ఉండవనిచెబుతున్నప్పటికి దమ్మపేట మండలంలో అందుకు విరుద్ధంగా ఉంది. దమ్మపేటమండలంలో ఉదయం లేదు సాయంత్రం లేదు ఎప్పుడు వీలుంటే అప్పుడు అప్రకటితవిద్యుత్ కోతలు ప్రజలను విసుగుపోయేలా చేస్తున్నాయి. ఒకసారి విద్యుత్‌పోతే పావుగంటకు వస్తుందా, గంటకు వస్తుందా అసలు ఎప్పుడు వస్తుందో అర్థంకాని పరిస్థితి. అదేమని అడిగితే రిపేర్లు అంటూ విద్యుత్తు శాఖ అధికారులుచెబుతున్నారు. గతంలో ఎన్నడూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగేది కాదు.కానీ ప్రతి రోజూ విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. విద్యుత్తుసరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజల్లో అసహనం బయలుదేరింది. నాటి బీఆర్ఎస్‌ప్రభుత్వమే విద్యుత్తు సరఫరా విషయంలో బాగుందన్న అభిప్రాయం బలపడే అవకాశాలుక్రమంగా మెరుగవుతున్నట్లు కనిపిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈవిద్యుత్తు కోతల ప్రభావం చూపే అవకాశముందని పలువురు చర్చించు కుంటున్నారు.మెయిన్ టెయిన్స్ పేరిట పవర్ కట్ లను విద్యుత్తు శాఖ అధికారికంగా అమలుచేస్తుంది. అదేమంటే చెట్లు నరికివేత, ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతుల పేరుచెప్పి ఒకే ప్రాంతంలో ఒకే నెలలో అనేకమార్లు విద్యుత్తు కోతలను అమలుచేస్తుండటంతో ఇది మెయిన్ టెయిన్స్ కాదని, కోతల్లో భాగమేనని ప్రజలుఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులను కరెంట్‌కటింగ్‌పై వినియోగదారులు ప్రశ్నిస్తున్నా ప్రయోజనం లేదని పలువురుచెబుతున్నారు. అసలు అధికారులే కరెంట్ కోతల విషయంలో స్పష్టమైన సమాధానంచెప్పక పోవడం గమనార్హం. ప్రస్తుతం వాతావరణంలో మార్పుల నేపధ్యంలో పగటిఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండి తీవ్ర ఉక్కపోతతో ఉండటం చోటు చేసుకుంటుంది.తరచూ విద్యుత్ కోతలకు చిన్నారులు, వృద్ధులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికైనా విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేయాలని




## బిఆర్ఎస్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి

దమ్మపేట రూరల్ ఆగష్టు 22 (ప్రభాతవార్త



:సెప్టెంబర్ మొదటి వారంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేటీఆర్ పర్యటన సందర్భంగా నిర్వహిస్తున్న సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి దొడ్డ రమేష్ పిలుపునిచ్చారు. 24వ తేదీ కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో 10 గంటలకు జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు అధ్యక్షతన నిర్వహించే కార్యక్రమానికి మండల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



దమ్మపేట రూరల్ ఆగష్టు 22 (ప్రభాతవార్త :
పద్మ విభూషణ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా టపాసులు కాల్చి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సినీ రంగంలో మెగాస్టార్ గా వెలుగొందుతూ తెలుగు సినిమాతో తన స్టైల్ తో కొత్తవరవడి సృష్టించి, సేవా కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో మెగాస్టార్ చిరంజీవి గా నిలిచిపోయారన్నారు. కోట్లాదిమంది అభిమానుల హృదయాలు గెలుచుకున్న హీరో చిరంజీవి రక్తదానం, నేత్రదానం, ఏర్పాటు చేసి ఎంతోమందికి కంటి చూపుతో వెలుగును నింపారని, రక్తదానంతో ప్రాణదానం చేశారన్నారు. చిరంజీవి చేసిన సేవా కార్యక్రమాలు , ప్రభుత్వాలు గుర్తించి ఎన్నో అవార్డులను అందించా అన్నారు. ఆయన చేసిన కార్యక్రమాలతో ప్రజల హృదయాలలో సుస్థిరస్థానం సంపాదించుకున్నారని, అభిమానులను కూడా సేవా మార్గం వైపు మళ్ళించిన గొప్ప వ్యక్తి చిరంజీవి అన్నారు. చిరంజీవి 70 వ వసంతంలో అడుగుపెట్టిన సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను పవన్ కళ్యాణ్, రామ్ చరణ్, చిరంజీవి అభిమానుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ స్థాపించిన నాటినుండి ఎంతోమంది యువత ఆయన అడుగుజాడల్లో నడుస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని చిరంజీవి చేసే సేవా కార్యక్రమాలలో తాము కూడా పాలుపంచుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. సినిమాలు చేస్తూ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో ఎస్. కె .రెహమాన్, యార్లగడ్డ ఈశ్వరరావు, తోట మల్లేశ్వరరావు, నల్లగట్ల సత్యంబాబు, దాసరోజు రామారావు, జగన్, సతీష్, వినోద్, నాగు, చందు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరికి నివాళులర్పించిన టిడిపి నాయకులు

గట్టుప్పల్,22ఆగష్టు,(ప్రభాతవార్త):
గట్టుప్పల్ మండలంలోని తెరటుపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కానుగుల యాదగిరి గురువారంనాడు స్వర్గస్తులయ్యారు. యన మృతిపట్ల స్థానిక ప్రజలు,రాజకీయవర్గాలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.యాదగిరి పార్థీవదేహంపై పార్టీ జెండాకప్పి పుష్పగుచ్చాలు ఉంచి తెలుగుదేశంపార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. గ్రామానికి విశేష సేవలు అందించిన యాదగిరి మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర,మండల,గ్రామస్థాయి నేతలు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## నివాళులర్పించిన కర్నాటి వెంకటేశం:

తెరటుపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కానుగుల యాదగిరి మరణించిన విషయం తెలుసుకున్న చండూరు మాజీ జెడ్పీటిసి



సభ్యుడు కర్నాటి వెంకటేశం శుక్రవారం మృతుని నివాసానికి చేరుకుని మృతదేహాన్నిసందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా తెరట్‌పల్లి మాజీ ఎంపిటిసి సభ్యుడు గొరిగె సత్తయ్య,మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం,పున్న కిషోర్,గుర్రం కొండయ్య,వెంకటయ్య,తదితర గ్రామ నాయకులు యాదగిరికి శ్రద్ధాంజలి ఘటించారు.

# రాజకీయాలకతీతంగా అభివృద్ధి ఎజెండా

**వైరా ఎమ్మెల్యేతల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త**

రాజకీయాల కతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని ఆర్థిక ఇబ్బందులు ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఎన్నికల హామీలను సంపూర్ణంగా నెరవేరుస్తున్నామని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండలం గాదెపాడు గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. గాదెపాడు గ్రామానికి చెందిన స్థల దాత దాచేపల్లి కృష్ణారెడ్డి దాచేపల్లి మోహన్ రెడ్డి లను ఎమ్మెల్యే సన్మానించారు సన్మానించారు పంచాయతీ కార్యాలయానికి స్థలం ఇవ్వగా పనుల జాతర కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి మండలంలో ఇప్పటికే కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతనంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. సింగరేణి మండలం లో 3 వేలకు పైగా రేషన్ కార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎన్ని అడ్డంకులు ఎదురైనా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నమని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర





ప్రభుత్వ ఖజానాను లూటీ చేసేందుకు ప్రజల సొమ్మును విచ్చలవిడిగా ఖర్చు చేయడంతో ప్రస్తుతం ప్రభుత్వానికి నిల్వ బడ్జెట్ తో పాటు ఆదాయం లేకపోవడం తో హామీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకు వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తూ జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలను ప్రవేశపెట్టి దశలవారీగా ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీని విడతల వారీగా విడుదల చేసి రైతుల వడ్డీలు చెల్లించి రుణమాఫీ చేశామని గొప్పలుగా చెప్పుకున్నారని ఆరోపించారు. అర్హులైన లబ్దిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికేకార్యాచరణ రూపొందించి, ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత డి ఎల్ పి ఓ రాంబాబు డీఎస్ఓ పవన్ కుమార్ స్పెషల్ ఆఫీసర్ చందన్ కుమార్ ఎమ్మార్వో ఏ రమేష్ శ్రీనివాసరావు సీఐ తిరుపతిరెడ్డి ఎస్సై బి గోపి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల ఇమ్మడి తిరుపతిరావు మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్ నరసింగు శ్రీనివాసరావు అడ్డగోడ ఐలయ్య అడప పుల్లారావు మాజీ ఎంపీటీసీ భూక్య సోనీ జామ్లా నాయక్ గాదెపాడు కాంగ్రెస్ యువ నాయకుడు భూక్య రంజిత్ నాయక్ ధారావత్ భద్ర నాయక్నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి టోనీ, ఎస్టీ సెల్ నాయకులు ధారావత్ భీముడు, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, నర్సింగ్ శ్రీనివాస్,, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు: ఎమ్మెల్యే కోరం కనకయ్య

**కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ ముందుకు సాగుతుం దని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. కామేపల్లి మండలం జగన్నాథ తండా గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంత రం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో రూ.3 లక్ష ల వ్యయంతో నిర్మించిన కోళ్ల ఫారం షెడ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలనను అందించడం ప్రభుత్వ ధ్యేయ మన్నారు. పేద ప్రజలకు అండగా సర్కారు ఉందని స్పష్టం చేశారు. అర్హులైన వారం దరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిం చి ఆదుకోవడం జరుగుతుందన్నారు. ప్ర భుత్వ ఫలాలను ప్రజలు వినియోగించు కొని అభివృద్ధి ప్రభుత్వానికి అండగా నిలి చి ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో మ హిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్లు, రైతులకు రుణాల మాఫీ, ఇందిరమ్మ





ఇండ్లు, పేదలు వైద్యం చేయించుకుంటే వారికి సీఎం సహాయ నిధి చెక్కులను అందించి ఆదుకుంటున్నామని చెప్పారు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామ ని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కష్టాలను తీరుస్తుందని అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్ప ష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబిడైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఇ ల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబా బు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాలోత్ బావ్ సింగ్, గుగులోత్ గబ్రు నాయక్, కామేపల్లి, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హనుమంతరావు, కామేప ల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, షేక్ ఫత్తే అహ్మద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్లా మల్లయ్య, దేవండ్ల రామకృష్ణ, మండల ఉపాధ్యక్షు లు రెడబోతు గోపిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డి ఎస్, ఇట్టా శ్రీనివాస్, లక్షీ ్మనారాయణ, తహసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి. రవీందర్, ఎస్సై బి. సాయికుమార్, ఎంపీఓ పి. ప్రభాకర్ రెడ్డి, ఏపీఓ అద్దంకి శ్రీరాణి, ఏపీఎం మాదాసు వెంకటరామారావు, ఈసీ దామాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తలారి రాములు, జయరాజును పరామర్శించిన ఎమ్మెల్యే

**కామేపల్లి, ఆగష్టు 22 ప్రభాత వార్త :**

కొత్త లింగాల క్రాస్ రోడ్ కు చెందిన తలారి రాములు వారి సోదరుడు తలారి జయరాజు ను ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం పరామర్శించారు. చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న వారు అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఎమ్మెల్యే కనకయ్య వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడద్దని అండగా ఉంటామని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గింజల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడ బోతు గోపిరెడ్డి, దమ్మాలపాటి సత్యనారాయణో రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మాలోత్ బావ్ సింగ్, ఎడ్లపల్లి శేషగిరిరావు, ఇట్టా శ్రీనివాసరా వు, చెరుకుపల్లి బ్రహ్మయ్య, చెరుకుపల్లి బుచ్చయ్య, కమటం వెంకటేశ్వర్లు, పండగ కోటేశ్వరరావు, పగిడిపల్లి కాటయ్య, తోటకూరి శ్రీనివాసరావు, పగిడిపల్లి ప్రభాకర్, హెచ్చు బ్రహ్మం పాల్గొన్నారు.

## ఊట్కూర్ లో ముమ్మరంగా ఫాగింగ్

**కామేపల్లి, ఆగష్టు 22 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో శుక్రవారం రాత్రి ముమ్మరంగా ఫాగింగ్ నిర్వహించారు. ఎంపీడీవో జీ. రవీందర్, ఎంపీఓ పి. ప్రభాకర్



రెడ్డి, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి. తారా దేవి ఆదేశాల మేరకు స్థానిక పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు సారథ్యంలో పంచాయతీ సిబ్బంది దోమల నివారణకు గాను ఫాగింగ్ నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. తాజా ఆహార పదార్థాలను తీసుకోవా లని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఏపూరి ఉపేందర్, పోలేపల్లి వెంకటేశ్వ ర్లు, వెంకన్న, స్థానికులు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించండి



**కారేపల్లి, ఆగస్టు22 ప్రభాతవార్త**

సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధికి రాజకీయాలకతీతంగా అందరూ సహకరించాలని తులిస్య తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సపావట్ నాగులు నాయక్ అన్నారు. సింగరేణి మండల పర్యటనకు విచ్చేసినవైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను శుక్రవారం కలిసి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.. అప్పాయిగూడెం గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల తరుపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. నాగులు నాయక్ వెంట గ్రామస్తులు ఈసం విష్ణు, ఎట్టి వెంకటేశ్వర్లు, వట్టం రామారావు, వట్టం సూర్యనారాయణ, కోరం వెంకటేశ్వర్లు, సూరబాక జనార్దన్, నాలి ప్రశాంత్, పులసం లక్ష్మ ్మయ్య, పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**కారేపల్లి... ఆగస్టు 22 ప్రభాతవా**

స్తింగరేణి మండలం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కృషి తో మంజూరైన చెక్కులను కారేపల్లి లో శుక్రవారం కాంగ్రెస్ నేతలు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎంతోమందికి రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఖర్చులకోసం సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తుందన్నారు అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య సీనియర్ నాయకులు జిల్లా వాణిజ్య ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్, మైనారిటీ సెల్ నాయకులు తాజుద్దీన్, ఎస్సీ సెల్ నాయకులు మేదరి టోనీ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీల సమస్యలు పట్టని ప్రభుత్వం

**కారేపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త:**



వ్యవసాయకూలీ సమస్యలు పట్టనట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం కారేపల్లిలో మండల అధ్యక్షులు యనమగండ్ల రవి అధ్యక్షన జరిగిన సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ.12 వేలు, మహిళలకు నెలకు రూ.2500 హామీలే తప్ప అమలుపై ప్రభుత్వం నోరెత్తటం లేదన్నారు. పేదలను ఆశలపల్లకి ఎక్కించిన కాంగ్రెస్ అవసరం తీరిన తర్వాత తెప్పతగలేసినట్లు వ్యవహరిస్తుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన దృష్ట్యా కనీస వేతనం పెంచాలన్నారు. కూలీల రేట్లపై వ్యవసాయ కూలీలు ఐక్యంగా పోరాడాలన్నారు. ఈనెల 24న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సింగరేణి మండల మహాసభ ను భాగం రామనర్సయ్య భవన్ నిర్వహిస్తున్నట్లు దానిని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు పాసిన్నినాగేశ్వరరావు, అన్నారపు కృష్ణ, కరకపల్లి రాయమల్లు, కే. ఉమావతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం..

**- రూ4.50 కోట్ల విద్యుత్ అభివృద్ధి పనులు**

**ప్రారంభించిన ఎమ్మెల్యే**

*సత్తుపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త :*



ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు, గృహ అవసరాల కుటుంబాల వారికి నాణ్యమైన విద్యుత్తు అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి, ఏం సూరి, పెనుబల్లి, మండలాల్లో నాలుగు కోట్ల 50 లక్షల రూపాయల విలువైన విద్యుత్ అభివృద్ధి పనులను విద్యు త్ శాఖ ఖమ్మం ఎస్ ఈఈ శ్రీనివాసాచారి సమక్షంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. రాష్ట్రంలో రైతులతో పాటు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం విద్యుత్తు ఆటంకం లేకుండా సరఫరా చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గంలోని సత్తుపల్లి మండలం సదాశివుని పాలెం లో కోటి యాభై లక్షలు రూపాయలతో 33/11 కెవి సబ్



స్టేషన్ లో3.15 ఎం వి ఏ సామర్థం గల పీటర్ను ఎమ్మెల్యే ప్రారంభించారు. దీనివల్ల ఎస్ ఎస్ పాలంతోపాటు సిద్దారం తుమ్మూరు నారాయణపురం గ్రామాల్లోని రైతులు గృహ అవసరాలకు ఉపయోగపడు ఉంది. ఏం సూర్ మండలం లింగపాలెం లో కోటి 50 లక్షల తో, 33/ కె.వి సబ్ స్టేషన్లో 3.15 సామర్థం గల పి టి ఆర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ అదనపు పిటిఆర్ వలన లింగపాలెం భీమవరం రేజర్ల గ్రామాల్లోని రైతులు, తోపాటు గృహ అవసరాలకు ఉపయోగపడుతుంది. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో కోటి యాభై లక్షలతో 33/ కె.వి సబ్ స్టేషన్లో 3.15 ఎం వి ఏ అదనపు ట్రాన్స్ఫారమును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ పీటీఆర్ వలన లంక పెల్లి తో పాటు కొత్తలంక పెల్లి, రామచంద్రపురం, ఏరుగట్ల, గ్రామాల్లోని రైతులతో పాటు గృహ అవసరాలకు కూడా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సత్తుపల్లివిద్యుత్తు డి ఈ ఈ రాములు, ఏ డి ఈ లు ప్రసాద్ బాబు,సతీష్, ఏ ఈ లు శరత్, కావ్య, అంకారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు వినుకొండ కృష్ణ, గ్రామస్తులు, విద్యుత్తు శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

# నీలాద్రిలో అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ ప్రత్యేక పూజలు

*పెనుబల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:*



శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో విజయవాడ కు చెందిన అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ నీలాద్రి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పెనుబల్లి మండలం నీలాద్రి అడవులలో ఉన్న నీలాద్రిశ్వరుని ఆలయంలో విజయవాడ కు చెందిన అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ వారు అమ్మ వారిని బాలత్రిపుర సుందరి అవతారంలో అలంకరించి అమ్మ వారికి స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకురాలు అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఉచితంగా పేద విద్యార్థులకు చదువులు, పేద బ్రాహ్మణులను ఆదుకోవడం ఉచిత యోగ శిక్షణ నిర్వహిస్తున్నామని మా సేవల కోసం ఏ సమయంలోనైనా విజయవాడ లోని అన్నపూర్ణేశ్వరిట్రస్ట్ కు రావొచ్చని తెలిపారు. ప్రతి ఏడాది నీలాద్రి కి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయికృష్ణ, తేజస్విని, సీతారామిరెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి ఎమ్మెల్యే

*సత్తుపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త :*

సత్తుపల్లి మున్సి పాలిటీ పరిధిలోని కాకర్లపల్లి రోడ్ లో ప్రధాన రహదారికి ఇరువైపులా మున్సి పాలిటీ ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్లు మొక్కలు నాటారు. వెన్యూ ప్లాంటేషన్ భాగంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ప్రతిఇంటి వద్ద కాళీ ప్రదేశాల లలోప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని కాపాడాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె నరసింహ, మున్సిపల్ ఏఈ సురేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ



వేణు, రాదే చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, వల్లగొల్ల కృష్ణయ్య కమల్ భాషా, మొరిశెట్టి సాంబశివరావు, సామేలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి: ఏఐయుకేఎస్

*పెనుబల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:*

ఈ నెల 25, 26 తేదీలలో మహబూబ్ నగర్ లో జరుగు అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) రాష్ట్ర ప్రథమ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని ఈ సభను రైతులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని ఏఐయుకేఎస్ కల్లూరు డివిజన్ కార్యదర్శి బీరెల్లి లాజరు రైతులకు పిలుపునిచ్చారు. పెనుబల్లి మండలం చౌడారం గ్రామంలో మహాసభ పోస్టులు ఆవిష్కరణ చేసి జనరల్ బడి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లాజర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత 30 ఏళ్ల నుండి ప్రపంచ కరణ విధానాలను అనుసరిస్తున్నాయని వారు అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, ఎంఎస్పి చట్టబద్రత కల్పించాలని, రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తక్షణమే రద్దు చేయాలని, సంవత్సరం పాటు దేశ రాజధాని అయిన ఢిల్లీలో రైతన్న చారిత్రాత్మక పోరాటం నిర్వహించిందని ఆ పోరాటం వల్ల మూడు నల్ల చట్టాలను రద్దు చేసుకునినప్పటికీ కార్పొరేట్ అనుకూల మైకంలో ఉన్న మోడీ ప్రభుత్వం మరో రూపంలో జాతి వ్యవసాయ మార్కెట్ విధానాన్ని తీసుకొచ్చిందని, దీని వ్యతిరేకం కూడా మన సంఘం పోరాడిందని వారు అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అప్పటినుంచి రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక పోయిందని సన్న వడ్లకు ఇస్తాన్న 500 బోనస్ వెంటనే రైతులు చెల్లించాలని, రైతు భరోసా 12000 రూపాయలు ఒకేసారి చెల్లించాలని, ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి ఎరువులు, పురుగుమందులు సబ్సిడీ ద్వారా ఇవ్వాలని అనేక పోరాటాలు నిర్వహించి ఆగస్టు 25, 26 తేదీలలో రైతాంగం గతంలో ఎదుర్కొంటున్న సమస్యల మీద సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలకు నాంది పలకటం కొరకు ఈ యొక్క మహాసభలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతాంగం పాల్గొని విజయవంతం చేయాలని వారు రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వసంత వెంకట్, కలకోట భూమయ్య, కనితి బాలకృష్ణ, కనికి రాంబాబు, వల్లబోయిన వెంకటేశ్వరరావు, బంధం రాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి యూరియా సరఫరా చేయాలంటూ సీపీఎం ధర్నా

*వేంసూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:*

చిన్న,సన్నకారు,కౌలు రైతులు సాగు చేసే వ్యవసాయానికి సరిపడినంత యూరియా ప్రభుత్వం సబ్సిడీతో సరఫరా చేయాలని కోరుతూ ఖమ్మంజిల్లా వేంసూరు మండల కేంద్ర సీపీఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎర్ర రామయ్య భవనం నుండి దిక్కులు పిక్కటిల్లేలా నినదిస్తూ శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన చేశారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతిపత్రాన్ని తహశీల్దార్ జె.మాణిక్ రావు కు అందజేశారు.మాణిక్ రావు స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వగా ధర్నా ముగించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో శాఖా కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలో ఉన్న రైతాంగానికి యూరియా సరఫరా చేయకుండా దొడ్డి దారిన పక్కనే గల తెలుగు రాష్ట్ర బంధువులకు అధికార బలంతో



పోతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని దీనిపై విజిలెన్స్,పోలీసు అధికారులు దృష్టి పెట్టాలని,మండల రైతాంగానికి న్యాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు,మండల కమిటి సభ్యులు మోరంపూడి వెంకటేశ్వరరావు,సభ్యులు జి.లక్ష్మీ, శ్రీదేవి, రాణి రుద్రమ్మదేవి, సీపీటీయూ నేత సాధు శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రామతులశమ్మ పార్థీవదేహానికి ఎమ్మెల్యే నివాళి

*తల్లాడ, ఆగస్టు 22, ప్రభాతవార్త:*





రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన మాజీ ఎంపిటిసి వేమిరెడ్డి రామతులశమ్మ పార్థీవదేహానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్కుమార్లు నివాళులర్పించారు. శుక్రవారం వేమిరెడ్డి కృష్ణారెడ్డి నివాసానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించిన అనంతరం కృష్ణారెడ్డిని పరామర్శించారు. కృష్ణారెడ్డి రోధిస్తున్న తీరును చూసి ఎమ్మెల్యే కూడా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమె మరణానికి గల కారణాలను ఎమ్మెల్యే కృష్ణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రామతులశమ్మ కూడా తమతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, జక్కంపూడి కిషోర్, రెడ్డెం వీరమోహన్రెడ్డి, పెరిక నాగేశ్వరరావు, శీలం కోటారెడ్డి, దిరిశాల నరసింహారావు, పొట్టేటి జనార్దన్రెడ్డి, పొట్టేటి బ్రహ్మారెడ్డి, దీవెల కృష్ణయ్య, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ల సంఘం మాజీ అధ్యక్షుడు బొగ్గుల వెంకట్రామిరెడ్డి, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# ఉన్నత పాఠశాలలకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు

*కల్లూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని బత్తులపల్లి, చెన్నూరు గ్రామాలలో ఉన్నత పాఠశాలలకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టారు చెన్నూరుకు రూన్సీ రాణి, బత్తులపల్లికి సిహెచ్ వెంకటేశ్వర్లరావు లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారికి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పుష్పగుచ్చాలతో శాలువాలతో సన్మానం చేశారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలి

## రూరల్ సిఐ ముష్క రాజు..



ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త : శాంతి యుత వాతావరణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు జరుపుకోవాలని రూరల్ సిఐ ముష్కరాజు వివరించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు మండల పరిధిలో రూరల్ స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం గణేష్ మండపాల నిర్వహకులతో సమావేశంలో ఏర్పాటు చేసి వారికి అవగహన కల్పించారు.

ఈ సందర్భంగా సిఐ మాట్లాడతూ .. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ మండపం నిర్వహణ కోసం పోలీసుశాఖ వారు రూపొందించిన పోర్టల్ ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఆన్లైన్ నమోదు అనేది కేవలం మండపం నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమని, ఈ సమాచారం ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందన్నారు. పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆతరువాతనే వినాయక మండాపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు.గణేష్ మండపం నిర్వహణ కోసం పోలీసుశాఖ వారు రూపొందించిన పోర్టల్ [illegible] లో ధరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకోవాలన్నారు. విగ్రహం ఏర్పాటు స్థలం ప్రైవేట్ వ్యక్తికి చెందినదైతే, సంబంధిత వ్యక్తుల నుండి ఎటువంటి అభ్యంతర లేదని ధృవీకరణ పత్రం పొందాలన్నారు. గణేష్ మండపాల నిర్వహణకు అవసరమైన విద్యుత్ కోసం విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నివారించేందుకు, నాణ్యమైన విద్యుత్ తీగలు, పరికరాలు గణేష్ మండపాల వద్ద ఉపయోగించాలన్నారు. వర్షంకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతీ మండపాన్ని రేయిన్ ప్రూఫ్ టెంట్‌తో పాటు తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలని వివరించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయరాదన్నారు. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని, గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలల్లో క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం ఉందని తెలిపారు. పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారన్నారు. మండపాల వద్ద ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. నవరాత్రుల అనంతరం మున్సిపల్, పోలీస్ శాఖ నిర్దేశించిన ప్రాంతాలలో విగ్రహాలు నిమజ్జనం చేయాలని, గణేష్ మండపాల నిర్వహకులు పోలీష్ వారికి సహకరించాలన్నారు.




## ఈఎంఆర్ఏలో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి

నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త : ఈఎంఆర్ఐ హైద్రాబాద్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సర్వీసెస్ ఫౌండేషన్ లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆ సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి నందు జరిగిన విలేకరుల సమావేశంలో శివకుమార్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్ (108 ఈయంటీ) 102 (అమ్మవడి) కెప్టెన్ (డ్రైవర్) ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు. ఆసక్తి గల పురుషుల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈయంటీకి బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, బీఎస్సీ, ఎంఎల్టీ, బీఫార్మసీ ఉండాలని ఆయన అన్నారు. డ్రైవర్ కు పదో తరగతి పాసై ఉండాలి, 5.4 ఎత్తు అంగుళాలు. 22 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాలు లోపు ఉండాలన్నారు. లైసెన్సు 3 సంవత్సరాలు అనుభవం... ఎల్యంఈ బ్యాడ్ కలిగి ఉండాలని అన్నారు. వీరికి ఈ నెల 25న హైద్రాబాద్ లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన కోరారు. సెల్ నెంబర్లు 9010251025, లేదా 9154918117, లేదా 9989458588 ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటా: రాయల

తిరుమలాయపాలెం, ఆగస్టు 22(ప్రభాత వార్త) తిరుమలాయపాలెం మండల పరిధిలోని దమ్మాయిగూడెం పరిసర ప్రాంతంలో గల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమంలో ఆయనతో!!!ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ తిరుమలాయపాలెం మీడియా ప్రతినిధులు పలు విషయాలు ముచ్చటించారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తన రాజకీయ జీవితంలో ఎదుర్కొన్న కొన్ని అనుభవాలను క్షుణ్ణంగా వివరించారు. పలు రాజకీయ, ప్రజా సమస్యలు, అభివృద్ధి, ప్రభుత్వ పనితీరు తదితర అంశాలపై ప్రెస్ క్లబ్ సభ్యులతో చర్చించారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నానని, శాసనసభ ఎన్నికల సమయంలో జరిగిన పలు ఆసక్తికర విషయాలు ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా శాయశక్తుల కృషి చేశానని తెలిపారు. నాకు ఇచ్చిన మాట ప్రకారం!!కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్థానిక జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి దఫాలోనే!!!నాకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నామినేటెడ్ పదవి ఇచ్చి నన్ను గౌరవించారని, వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. నేను జీవితకాలం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడుతూ.. వచ్చే సెప్టెంబర్ లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని!!!తెలియజేశారు. మీడియా మిత్రులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయే బాధ్యతను ముమ్మరంగా చేపట్టాలని కోరారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తుందని, పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే దృఢ సంకల్పంతో ఉన్నదని!!!తెలియజేశారు. రైతుల కోసం పంట సబ్సిడీలు, వికలాంగులు, వితంతువులు, వృద్ధాప్య పెన్షన్లు పేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు, గిడ్డంగుల విస్తరణం ఇలా అనేక ప్రజాసంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన వివరించారు. ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నేను ఎప్పటికీ ప్రజల మధ్యనే ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కార విషయంలో నా వంతు కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన చివరిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు: పసలాది సత్యనారాయణ, పప్పుల శ్రీను, పోలెపొంగు నాగరాజు, ఉబ్బని సుందర్రావు, గుజ్జ రామకృష్ణ, గాదరి బాబు, మేకల నాగరాజు,కూరపాటి విజయ్, గోవిందు వెంకట్, కామల్ల వీరయ్య,!!!యడవల్లి నాగరాజు, గోవిందు సురేష్, రామబ్రహ్మం, కూరపాటి ఉపేందర్, గాదరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.!!



తిరుమలాయపాలెం, ఆగస్టు 22 (ప్రభాత వార్త) తిరుమలాయపాలెం మండలంలోని నలభై గ్రామ పంచాయితి కార్యాలయాల్లో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామసభలను నిర్వహించి పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరంలో మండలంలో ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైన పనులు,వాటిలో పూర్తయిన పనులు,పూర్తి కావాల్సిన పనులకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామసభలు ఏర్పాటు చేశారు.ముఖ్యంగా పూర్తి చేసిన పనులను ప్రారంభించి, కొత్త పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ డిఆర్డిఓ బి.శిరీష ముఖ్య అతిథిగా హాజరై తిరుమలాయపాలెంలో ఒక కోళ్ల ఫారం,పిండిప్రోలు గ్రామంలో ఒక క్యాటల్ షెడ్, సంత ప్రదేశంలో నిర్మించిన ప్రజా మరుగు దొడ్డి ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఐదు ఎకరాలలోపు భూమి ఉన్న ప్రతి రైతు ఉపాధి హామీ పథకంలో లబ్ది పొందవచ్చున్నారు.కోళ్ల ఫారాలు,క్యాటిల్ షెడ్ లు నిర్మించుకోవచ్చని తెలిపారు.అదే విధంగా ఆయిల్ పాం, మామిడి,డ్రాగన్ ఫ్రూట్,సపోటా లాంటి పంటలను సాగు చేసుకోవచ్చని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.అనంతరం గ్రామంలో ముగ్గురు చొప్పున ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వికలాంగులను,వంద రోజులు పూర్తిచేసిన వారిని, మల్టీ పర్పస్ వ్యక్తులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ షేక్ సిలార్ సాహెబ్,పిఆర్ ఏఈ ప్రఫుల్,ఏపీవో నరసింహారావు,కార్యదర్శిలు రాము,సుజాత,ఈజిఎస్,గ్రామపంచాయితీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జీళ్లచెరువు పంచాయతీ సిబ్బందికి సన్మానం



కూసుమంచి, ఆగస్టు 22 (ప్రభాతవార్త) : కూసుమంచి మండలం జీళ్లచెరువు పంచాయతీలో శుక్రవారం 'పనుల జాతర 2025' కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి రాజేష్ అనంతరం పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. ప్రభుత్వ పథకాలు, అమలు తీరు, గ్రామ పంచాయతీలో ప్రజల అవసరాలను వివరించారు. ఈజీఎస్ నుంచి కోళ్ల ఫాం, పశువుల కొట్టం నిర్మాణానికి మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, టెక్నికల్ అసిస్టెంట్ నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా 'పనుల జాతర 2025' ప్రారంభం



కూసుమంచి, ఆగస్టు 22 (ప్రభాతవార్త) : ప్రభుత్వం నిర్వహింప తలపెట్టిన 'పనుల జాతర 2025' కార్యక్రమం మండలంలో అట్టహాసంగా ప్రారంభమైంది. శుక్రవారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో గ్రామసభ నిర్వహించి లబ్ధిరాలు కందుల ఉమ కు పశువుల కొట్టం నిర్మాణానికి మంజూరైన రూ.85వేల యూనిట్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ముగ్గులు పోసి, శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దామోదర్, ఫీల్డ్ అసిస్టెంట్ చిలకబత్తిని రాము, గ్రామస్తులు భీష్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

# ఎవడ్రా మనల్ని ఆపేది..!

### గుట్టల మాటున గుట్టుగా దందా

**మూడు జెసిబిలు,ఆరు టిప్పర్**

**లుసిరులు కురిపిస్తున్న గ్రావెల్**

**అక్రమ క్రషర్ మిల్లులు**

**అంతా మనమే, ఇసుకా మనదే,**

**మట్టి మనదే, మెటల్ మనదే**

**అందరికీ అన్నీ ఇచ్చాం**

**తిలా పాపం తలా పిడికెడు**



**అశ్వాపురం,ప్రభాతవార్త,ఆగస్టు22:** గుట్టలేట్లా కరుతున్నాయంటే అశ్వాపురం, మణుగూరు, బయ్యారం, పినపాక, భద్రాచలం, ఏటపాక, ఆంధ్రా తెలంగాణా, ఇది పాటకాదు,ఇక్కడ అక్కడ అని సందేహం వద్దు ఎక్కడికి కావాలన్నా,ఎంత కావాలన్నా రెడీ గా ఉంటుంది.రాత్రి పగలు తేడా లేదు,ధనార్జనే ధ్యేయంగా అక్రమ రవాణా సాగుతుంది. నిబంధనలకు విరుద్ధంగా ఈ రవాణా సాగుతుంది. అశ్వాపురం మండలంలోని సీతారామా ప్రాజెక్టు మట్టి, మెటల్ మాఫియా సిరులు కురిపిస్తున్నాయి. సినిమాలో సన్నివేశాలను తలదన్నే రీతిలో ఈ మాఫియా ఉంటుంది.రోజుకు వున్న 24 గంటల్లో ఒక్క సెకను కూడా ఖాళీగా ఉండరు.చుట్టు ప్రక్కల 100 కిలో మీటర్ల లోపు ఎక్కడ వెంచర్ వేసినా ,ఎక్కడ భారీ కట్టడాలు కట్టినా ఇక్కడినుంచే రవాణా.ఈ మాఫియా దున్నేవాడిదే భూమి అన్నట్లు తోలే వాడిదే మట్టి అయినా,మెటల్ అయినా,ఇసుక అయినా.ఇలా ఉంది అడ్డు లేదు అదుపు లేదు వారి ఇష్టం మేము ఎవరినైనా భయపెడతం అని బెదిరింపులు.అనుమతి గోరంత ,తొలేది కొండంత అన్న చందంగా ఉంది ఈ రవాణా,ఎవరైనా అడిగితే మాకు పర్మిషన్ ఉంది.పర్మిషన్ వున్నది పది లారీలకు అయితే తొలేది మాత్రం వందల లారీలు అధికారులను కూడా బోల్తా కొట్టిస్తున్నారా,అనే సందేహమూ లేకపోలేదు.ఒకవేళ పర్మిషన్ ఉన్నా 250 క్యూబిక్ మీటర్ల గ్రావెల్ తోలక పోవటానికి వీళ్ళు తోలే మూడు జెసిబి లకు ఆరు లారీలకు ఒక్క పగలు సరిపోతుంది.ఆగస్టు ఒకటో తారీఖున పర్మిషన్ ఇచ్చినట్లు చెపుతున్న వీరికి సుమారు 20 రోజుల నుండి 250 క్యూబిక్ మీటర్ల గ్రావెల్ చూపించి అక్రమంగా అధికారులను సైతం బోల్తా కొట్టిస్తున్నారు.ఉన్నత అధికారి ఇచ్చిన లెటర్ చూపిస్తున్నారు కానీ క్రింది స్థాయి అధికారి మీ లారీ నంబర్ లతో ఇచ్చిన పర్మిషన్ ఉండదు.చలానా కట్టి తోలుకున్నా వచ్చిన వెహికల్ నంబర్లను అధికారుల దగ్గర ఉండే లాగ్ బుక్ లో



గుట్టపై దంచుతున్న మొబైల్ క్రషర్ మిల్లులు

రా య ా లి . ఈ చరిత్ర అంతా సశేషం.అక్రమ తొలకాలకు అడ్డాగా మారిపోయింది సీతారామా ప్రాజెక్టు మట్టి గుట్టలు.ఒక్క మట్టే కాదు మట్టిలో వచ్చే మెటల్ కూడా అక్రమార్కులకు సిరులు కురిపిస్తోంది.మట్టి ఎత్తేటప్పుడు వచ్చే మెటల్ లోడ్ చేయరు.ఇవి వేరే పక్కకు ఉంచి వాటి దందా వేరే చేస్తారు.దోచుకున్నోడికి దోచుకున్నంత అన్న తీరుగా మారింది ఈ మాఫియా.ఇదంతా అధికారుల కనుసన్నల్లో జరుగుతున్నా కళ్ళ ముందు కనపడుతున్నా నిమ్మకు నీరెత్తినట్టు వుంటున్నారు.చీమ చిటుక్కు మంటె నిద్రలేచే నిఘా వ్యవస్థ ఏమి చేస్తుంది.సంబంధిత మైనింగ్, ప్రాజెక్టు అధికారులు ఏమి చేస్తున్నారు అన్న సందేహమూ ప్రజల్లో కలుగక మానట్లేదు.లేదా వారు చెప్పినట్లు మనల్ని ఎవడ్రా ఆపేది,అందరికీ అన్నీ



మెటల్ సపరేట్

ఇచ్చాం,తిలా పాపం తలా పిడికెడు పంచాం అన్నట్లే జరుగుతుందా.సామాన్యుడు రెండు ట్రాక్టర్ ల మట్టి తోలుకుంటే నానా హడావుడి చేసే అధికారులు కళ్ళ ముందు కోట్ల రూపాయల మాఫియా ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంటే ఎందుకు స్పందించటం లేదు.ఇంత జరుగుతున్నా,పిర్యాదులు వస్తున్నా ఇరిగేషన్ మైనింగ్ శాఖల అధికారులు చర్యలు తీసుకోట్లేదన్న విమర్శలూ వస్తున్నాయి.ఈ మాఫియా మొత్తం వేరే లెవెల్ పర్మిషన్ తెచ్చేది కొంత,తొలేది కొంత, బ్యాలన్స్ ఇంకొంత,బ్యాలన్స్ దానికోసం మళ్లీ కొంత దానికి పర్మిషన్,దానిని చూపించి వందల లారీలు పెట్టి దందా,ఇలా కూడా పర్మిషన్లు ఇస్తారా అనేది ఊహకందని చిక్కు ప్రశ్న,ఇంకా గమ్మత్తు ఏంటంటే చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఇందిరమ్మ ఇళ్లకి,లేకపోతే ఏదో అవసరానికి ట్రాక్టర్ లతో గ్రావెల్ తొలకానికి అనుమతి తెచ్చుకుంటే వాటి ప్రతుల జీరాక్స్ కాపీలు దగ్గర పెట్టుకొని అని చూపిస్తున్నారు. ట్రాక్టర్ నెంబర్ లకు లారీ నంబర్ లకు ఒకటే రూల్,ఇలా కూడా రవాణా చేయెుచ్చా అనేది ఏ అధికారి తేల్చుతారో వేచి చూడాలి.తీగ లాగితే డొంక కదిలినట్లు ఒక పద్ధతి ప్రకారం చేసే మట్టి మాఫియా పూర్తి ఆధారాలు ప్రభాత వార్త చేతుల్లో,ఒక్క మట్టే కాదు,మెటల్ ,ఇసుక అన్నింటికి అడ్డా సీతారామ ప్రాజెక్టు అయిపోయింది.ఈ మాఫియా చేసే ఆగడాలకు అధికారులు కూడా ట్రాన్స్‌ఫర్ లు పెట్టుకొని వేరే దగ్గరికి వెళుతున్నారంటే ఈ ఆగడాలు ఏ మేరకు ఉన్నాయెా అర్థం చేసుకోవచ్చు.

# జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు హార్వెస్ట్ విద్యార్థిని

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 22, ప్రభాతవార్త**

వరల్డ్ స్కూల్ ఛాంపియన్ షిప్ పోటీలలో భాగంగా ఎస్.జి.ఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 15 వాలీబాల్ పోటీలకు తమ విద్యార్థిని జీడి హన్సిని రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు శుక్రవారం హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్ , ప్రిన్సిపల్ పార్వతీ రెడ్డి తెలిపారు.ఈ నెల 18, 19వ తారీఖులలో రంగారెడ్డి జిల్లా గురుకుల విద్యాపీఠ్ పాఠశాల గ్రౌండులో నిర్వహించిన



రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించగా తెలంగాణలోని 33 జిల్లాల నుండి క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఖమ్మం జిల్లానుండి హార్వెస్ట్ పాఠశాల విద్యార్థిని అండర్ 15 విభాగంలో జీడి హన్సిని ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్ , ప్రిన్సిపల్ పార్వతీ రెడ్డి విద్యార్థినిని అభినందిస్తూ ఈనెల 27 నుండి 29 వరకు పూనేలో జరగబోయే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలలో కూడా మంచి ప్రతిభను కనబరచి, జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో హార్వెస్ట్ విద్యాసంస్థల వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు.



# పనులు యుద్ధ ప్రాతిపధికన పూర్తి చేయాలి

**ఎన్ఆర్ఇజిఎస్ జాయింట్ కమిషనర్ కృష్ణ**

**నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎన్ఆర్ఇజీఎస్ జాయింట్ కమీషనర్ కే.కృష్ణ వెల్లడించారు. శుక్రవారం మూటాపురం గ్రామంలో నందు ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు. ఉపాధి నిధులతో నిర్మించిన పనులను ఆయన ప్రారంభించారు. కొత్తగా మంజూరైన వారికి అనుమతి పత్రాలను ఆయన అందచేసారు. ఇజీఎస్ పనుల ప్రగతి గురించి ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల సంఖ్య, వంద రోజులు పని పూర్తి చేసిన కూలీలు ఎంత మంది, వారికి చెల్లింపులు తదితర విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కే. కృష్ణ మాట్లాడుతూ మహత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులతో ప్రతీ పల్లె రహదారుల ను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. పనుల విషయంలో క్వాలీటీలో ఎలాంటి తేడాలు లేకుండా చూడాలని ఆయన చెప్పారు. పనుల పట్ల నిరక్ష ్యం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కొత్తగా మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. పనుల పై అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో ఏపీడీ శ్రీదేవి, నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, ఇజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు తధితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ నిధులను సమర్థవంతంగా వినియోగించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్**

**పీఎం శ్రీ పాఠశాలపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, విద్యా విభాగం ఆగస్టు 22, ప్రభాతవార్త**



జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలలకు కేటాయించిన నిధులు సమర్థవంతంగా వినియోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పీఎం శ్రీ పాఠశాలలపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. జిల్లాలోనీ పీఎం శ్రీ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, పాఠశాల నిర్వహణ గ్రాంట్ క్రింద మంజూరు చేసిన నిధులను వినియోగించిన తీరు వివరాలను అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు దేశంలో ఇతర ప్రాంతాల కళలు, సంస్కృతి పట్ల అవగాహన ఉండేలా కార్యక్రమాల అమలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలలకు అందించిన నిధుల వినియోగానికి సంబంధించి పిపిఏ జనరేట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. యూత్, ఎకో క్లబ్ నిధుల వినియోగం జాగ్రత్తగా వాడాలని అన్నారు. న్యూస్ పేపర్, మ్యాగజైన్ పిల్లలకు అవసరమైనవి పాఠశాలలకు వేయించాలని అన్నారు. పాఠశాల నిర్వహణ గ్రాంట్ నుంచి చిన్న, చిన్న మరమ్మత్తు పనులు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగ పద్మజ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎల్.డి.ఎం., పీఎం శ్రీ పాఠశాల హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.